01ATP27F_01ATP27F.qxd 27-12-2023 PM 10:55 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
గురువారం 28 డిసెంబర్ 2023 పేజీలు : 04

- 4, 5 రోజుల్లో వైఎస్ షర్మిల కాంగ్రెస్‌లోకి..
- ఇండియాకూటమిలో ఉన్న పార్టీలతో పొత్తులు..?
- జనవరిలో మూడు సభలు నిర్వహించేందుకు సన్నాహాలు
- వైసీపీ ఓట్ బ్యాంకుకు స్పాట్

ఏపిపై కాంగ్రెస్ హై కమాండ్ ఫోకస్

ఢిల్లీలో సిడబ్ల్యూసి సమావేశంలో మాజీ మంత్రి రఘువీరారెడ్డి, ఇతర అగ్రనేతలు , వైఎస్ షర్మిలా (ఫైల్‌ఫోటో)

అనంతపురం, డిసెంబర్ 27 ప్రభాతవార్త బ్యూరో

ఆంధ్రప్రదేశ్‌లో ఒకప్పుడు కాంగ్రెస్ బలంగా ఉండేది. దివంగత నేత వైఎస్.రాజశేఖర్‌రెడ్డి కాంగ్రెస్ బలోపేతానికి మరింత శ్రమించారు. వైఎస్.రాజశేఖర్‌రెడ్డి కుమారుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వైసీపీ పార్టీని పెట్టి కాంగ్రెస్ పార్టీ ఓట్లకు గండి కొట్టారు. ఆ ఓట్లను మళ్లీ మనవైపు తిప్పుకోవాలి. ఇప్పుడే అద్భుతాలు జరగాల్సిన అవసరం లేదు. మనతో కలిసి వచ్చే ఇండియా కూటమిలోని పార్టీలతో కలిసి ప్రజా సమస్యలపై పోరాటాలకు సిద్ధం కావాలని కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ ఆంధ్ర కాంగ్రెస్ నేతలకు దిశా నిర్దేశం చేసినట్లు తెలియ వచ్చింది. ఏఐసిసి చీఫ్ మల్లికార్జున ఖర్గే అధ్యక్షతన బుధవారం ఏపి కాంగ్రెస్ సమన్వయ భేటీ జరిగింది. ఈ సమావేశంలో రాహుల్ గాంధీతోపాటు కాంగ్రెస్ ముఖ్యులు కేసి వేణుగోపాల్, మాణిక్యం ఠాగూర్, ఏపి పిసిసి చీఫ్ గిడుగురుద్రరాజు, సిడబ్ల్యూ సభ్యులు రఘువీరారెడ్డి, సీనియర్ నేతలు పల్లం రాజు, జెడి శీలం, జంగా గౌతమ్, చింతా మోహన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొన్ని కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు సమాచారం. సమావేశం సందర్భంగా ఏపి అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికలకు సన్నద్ధత, అనుసరించాల్సిన వ్యూహాలు, పొత్తులు, చేరికలు, పార్టీ బలోపేతం, కాంగ్రెస్ గ్యారెంటీలపై చర్చ జరిగింది. అలాగే ఏపి కాంగ్రెస్ యాక్టివిటీ రిపోర్టును రుద్రరాజు అధిష్టానానికి అందించారు. రాష్ట్రంలో పోలవరం, ప్రత్యేక హోదా, విశాఖ ఉక్కు, రాయలసీమకు ప్రత్యేక ప్యాకేజీ తదితర అంశాలపై ఆరు బహిరంగ సభలు పెట్టాలని ప్రతిపాదించినట్లు తెలిసింది. జనవరి నెలలో ఏపిలో మూడు సభల కోసం ఖర్గే, రాహుల్ ప్రియాంకను రుద్రరాజు ఆహ్వానించినట్లు సమాచారం. హిందూపురంలో ఖర్గే విశాఖలో రాహుల్, ప్రియాంకను రుద్రరాజు ఆహ్వానించినట్లు సమాచారం. హిందూపురంలో ఖర్గే, విశాఖలో రాహుల్, అమరావతిలో ప్రియాంక గాంధీ సభలను ఏర్పాటు చేసేందుకు ప్లాన్ చేస్తునానరు. ఇది ఇలాుండగా సిడబ్ల్యూసి సమావేశంలో వైఎస్ షర్మిలను పార్టీకి చేర్చుకుంటే ఎలా ఉంటుందని రాహుహుల్ గాంధీ అడగగా మెజార్టీ ఏపి కాంగ్రెస్ నాయకులు పార్టీకి వస్తే మంచి దేనని అభిప్రాయపడినట్లు తెలిసింది. వైఎస్ షర్మిల 4, 5 రోజుల్లో ఢిల్లీలోని కాంగ్రెస్ పెద్ద సమక్షంలో కాంగ్రెస్‌లో చేరే అవకాశం ఉందని తెలుస్తోంది. షర్మిలకు రాబోయే రోజుల్లో కర్ణాటక నుంచి రాజ్యసభ సీటు ఇచ్చి కాంగ్రెస్ బలోపేతానికి ప్రత్యేక బాధ్యతలు అప్పగించనుంది. పిసిసి అధ్యక్షులుగా ఇప్పుడు ఉన్న రుద్రరాజును కొనసాగించాలని పార్టీ ముఖ్యులు ఉన్నట్లు పార్టీ వర్గాల సమాచారం.

వైసీపీ అభ్యర్థుల ఎంపికలో తీవ్రస్థాయిలో కసరత్తు

- ఎమ్మెల్యేతోపాటు ఎంపి అభ్యర్థులను కూడా ఖరారుకు కసరత్తు - తెరపైకి మాజీ మంత్రి శ్రీరాములు సోదరి శాంత, చిట్రా వెంకటేష్ పేర్లు
- పెనుకొండ ఎమ్మెల్యే టికెట్ మంత్రి ఉషాశ్రీ చరణ్‌కేనా.. - కళ్యాణదుర్గం సీటు ఎంపి తలారి రంగయ్యకేనా..

బళ్లారి మాజీ ఎంపి శాంత

చిట్ర వెంకటేష్

మంత్రి ఉషాశ్రీ చరణ్

ఎంపి రంగయ్య

ఎమ్మెల్యే శంకర్‌నారాయణ

అనంతపురం, డిసెంబర్ 27 ప్రభాతవార్త బ్యూరో

తాడేపల్లి కేంద్రంగా వైసీపీ అభ్యర్థులు నియోజకవర్గ ఇన్‌చార్జ్‌ల కసరత్తు ముమ్మరంగా సాగుతోంది. జిల్లాలోని పలువురి ఎమ్మెల్యేలను పిలిపించుకుని చర్చలు జరపడం హాట్ టాపిక్‌గా మారింది. ఉమ్మడి అనంతపురం జిల్లాకు చెందిన పెనుకొండ ఎమ్మెల్యే శంకర్ నారాయణ, మడకశిర ఎమ్మెల్యే డా.తిప్పేస్వామి, కదిరి ఎమ్మెల్యే డా.సిద్దారెడ్డి, రాయదుర్గం ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డిలను బుధవారం ప్రత్యేకంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి కార్యాలయం పిలిపించి చర్చలు జరిపినట్లు సమాచారం. రాష్ట్రప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణరెడ్డి, ఇతర ముఖ్యులు నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు సీట్ల విషయంలో ఎమ్మెల్యేలతో సమాలోచనలు చేసినట్లు తెలుస్తోంది. అనంతపురం జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు విజయవాడకు వెళ్తే సీట్ల మార్పు విషయం చర్చ జరుగుతుందన్న కారణంతో కొందరు ఎమ్మెల్యేలు వ్యూహాత్మకంగా తమ గన్‌మెన్‌లను పిఎలను బెంగుళూరులోనే ఉంచి వారికి తెలియకుండా విజయవాడ వెళ్లినట్లు చర్చ సాగుతోంది. ఎమ్మెల్యే ఎక్కడికి వెళ్లింది తమ అనుచరులకు తెలియకుండా ఉండేందుకు అలా చేసినట్లు తెలుసోత ంది. ఇదిలా ఉండగా.. బుధవారం తాడేపల్లి కేంద్రంగా సీట్ల విషయంలో ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి తదితర ముఖ్యులతో చర్చలు ముగిశాయని, రాత్రి ఏదో ఒక సమయంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి వద్ద చర్చలు జరగనున్నాయని సీఎంతో నేరుగా సీట్ల మార్పు విషయం పార్టీలో బాధ్యతల విషయం స్పష్టంగా ఎమ్మెల్యేలకు తెలియజెప్పనున్నారని విశ్వసనీయ వర్గాల సమాచారం. అందిన తాజా సమాచారం ప్రకారం.. పెనుకొండ అసెంబ్లీ నుంచి వైసీపీ తరపున మంత్రి ఉషాశ్రీ చరణ్, కళ్యాణదుర్గం అసెంబ్లీ స్థానం నుంచి ఎంపి తలారిరంగయ్య, వచ్చే ఎన్నికల్లో బరిలో దింపాలని వైసీపీ పెద్దలు నిర్ణయించినట్లు సమాచారం. ఇది అధికారికంగా ప్రకటించాల్సి ఉంది. ఇదే సమయంలో ఉమ్మడి అనంతపురం జిల్లాలోని హిందూపురం, అనంతపురం లోక్‌సభ స్థానాలకు వైసీపీ తరపున ఎవరిని బరిలోకి దింపితే బాగుంటుందన్నది సమాలోచన చేస్తున్నట్లు తెరపైకి కొన్ని పేర్లు వచ్చినట్లు సమాచారం. కొత్తగా బోయ సామాజిక వర్గానికి చెందిన బళ్లారి మాజీ ఎంపి శాంత పేరు, రాప్తాడు మండలం పాలచెర్లకు చెందిన కురుబ సామాజిక వర్గానికి చెందిన చిట్రా వెంకటేష్ పేర్లు పార్టీ ముఖ్యుల వద్ద చర్చకు వచ్చినట్లు సమాచారం. బళ్లారి మాజీ ఎంపి శాంత, బళ్లారి మాజీ మంత్రి శ్రీరాములు సోదరి. ఆమె గుంతకల్లులో పెళ్లి చేసుకుంది. గతంలో శ్రీరాములు సహకారం వల్ల బళ్లారిలో ఎంపిగా పని చేసింది. బోయ సామాజిక వర్గంలో పేరుంది. ఆమెను హిందూపురం లేదా అనంతపురం లోక్ సభకు వైసీపీ తరపున బరిలోకి దింపితే ఎలా ఉంటుందని వైసీపీ రాష్ట్ర నాయకులు సమాలోచన చేస్తున్నట్లు తెలియవచ్చింది. రాప్తాడు మండలం పాలచెర్లకు చెందిన చిట్రా వెంకటేష్ జిల్లా కురుబ సంఘంలో ఉంటూ వైసీపీ జిల్లా ఉపాధ్యక్షునిగా ఉన్నారు. రియల్ ఎస్టేట్ చేసి ఆర్థికంగా ఉన్న చిట్రా వెంకటేష్ మొదటి నుంచి వైసీపీలో చురుగ్గా ఉండటంతో చిట్రా వెంకటేష్ పేరును కూడా హిందూపురం లోక్ సభకు పరిశీలిస్తున్నట్లు తెలియవచ్చింది. ఇదే సమయంలో మాజీ మంత్రి శంకర్‌నారాయణ, తనకు రాబోయే ఎన్నికల్లో పెనుకొండ టికెట్టే కావాలని అడుగుతున్నప్పటికీ అనంతపురం లేదా హిందూపురం లోక్ సభ అభ్యర్థిగా బరిలో దింపితే ఎలా ఉంటుందన్నది పార్టీ ముఖ్యులు సమాలోచన చేస్తున్నారు. ఎమ్మెల్యే టికెట్లతోపాటు ఎంపి టికెట్లపైన కూడా వైసీపీ ఫోకస్ పెట్టడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. సామాజిక మాధ్యమాల్లో పలు పేర్లు చక్కర్లు కొడుతున్నాయి. పార్టీ అధిష్టాన వర్గం అధికారికంగా ప్రకటిస్తేనే స్పష్టత వస్తుంది.

మార్పు కోసం ఫ్యాక్షన్‌ను వదిలా..

- సహనాన్ని పరీక్షిస్తే.. పాత జీవితంలోకి వెళ్తా.. - ఎమ్మెల్యే పెద్దారెడ్డి సంచలన వ్యాఖ్యలు

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

అనంతపురం సిటీ, డిసెంబర్ 27 ప్రభాతవార్త

దాదాపు 30 ఏళ్లపాటు ఫ్యాక్షన్‌కొనసాగానని మార్పు కోసం చేసిన ప్రయత్నంలో భాగంగా ఫ్యాక్షన్‌ని వీడాల్సి వచ్చిందని తన సహనాన్ని పరీక్షించాల్సి వస్తే తానేంటో చూపిస్తానని తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. అనంతపురం నగరంలో ఆర్ అండ్ బి అతిథి గృహంలో బుధవారం ఆయన విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తాడిపత్రిలో తన ఆస్తులపైన, తన బంధువుల ఆస్తులను చూపించి తాను అక్రమంగా ఆస్తులు సంపాదించినట్లుకరపత్రాలు వేశారన్నారు. ఎదుటి వారు దిగజారినప్పుడు ఉనికి కో ల్పోయినప్పుడు తన చుట్టూ ఎవరూ లేనప్పుడు దిక్కుతోచని పరిస్థితుల్లో కరపత్రాలు వేసే పరిస్థితికి దిగజారుతారన్నారు. తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి కరపత్రాలను వేసి నీచమైన సంస్కృతికి పాల్పడుతున్నానన్నారు. తాను తన కుమారులు వ్యాపారాలు చేసి సంపాదించిన వాటితో ఆస్తులు కొంటున్నామని స్పష్టం చేశారు. 1985లోనే తాము కమాండర్ జీవులోనే తిరిగామన్నారు. అప్పట్లో బైకులో జెసి ప్రభాకర్‌రెడ్డి తిరిగేవాడన్నారు. అప్పట్లోనే జెసి దివాకర్‌రెడ్డి ఎన్నికల కోసం తన అన్న జీవును కొనించి ఇచ్చి రూ.10వేలు ఎన్నికల ఖర్చుల కోసం అందించి అతని గెలుపుకోసం పని చేశారని పేర్కొన్నారు. ప్రస్తుత తరం వారికి కాకుండా తనవయస్సు ఉన్నవారందరికీ వారి చరిత్ర ఏమిటో, నా చరిత్ర ఏమిటో తాడిపత్రిలో అందరికీ తెలుసన్నారు. తాడిపత్రిలో సుందరీకరణ పేరిట అనుమతులు పొందిన జెండాలను తొలగించే ప్రయత్నం చేసి వివాదాన్ని జెసి ప్రభాకర్‌రెడ్డి సృష్టిస్తున్నారని, అడ్డుకున్న పోలీసులు, మున్సిపల్ అధికారులను బెదిరిస్తున్నారని ఆయన విమర్శించారు. జెండాలను తొలగించడం వల్ల తమ వర్గీయులు అడ్డుకుని ఏదైనా గొడవ చేస్తే దానిని చూపి సానుభూతి పొందే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. జెసి దివాకర్‌రెడ్డి మున్సిపల్ కాంప్లెక్స్‌లో 23 గదులను బినామీల పేరిట నామమాత్రపు ధరకు పొంది వాటిని అధిక ధరలకు లీజుకు ఇచ్చి ఆ డబ్బుతో తన కుటుంబ జీవితాన్ని గడపుతున్నారని విమర్శించారు. వేల కోట్ల ఆస్తులు ఉన్నా ఇంతటి నీచ స్థాయిలో జీవనం కొనసాగిస్తున్నారని ఆరోపించారు. అంతేకాకుండా గతంలో మున్సిపల్ కాంప్లెక్స్‌లో బకాయిలను కూడా రద్దు చేయించారని విమర్శించారు. తనపైన తన కుటుంబంపైన కొందరి చేత రెచ్చగొట్టేలా వీడియోలు సోషియల్ మీడియా ద్వారా యూటూబ్‌ల ద్వారా చేయిస్తున్నారని అలాంటి వారు మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. వ్యక్తిగత దూషణలు చేస్తున్న వారు మూల్యం చెల్లిస్తామని తమ ఓపికను పరీక్షిస్తున్నారన్నారు. ఎన్నికలప్పుడు సానుభూతి తెచ్చే పరిస్థితులు రాకూడదని తాడిపత్రి ప్రజలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట మేరకు గొడవలకు దూరంగా ఉంటున్నామన్నారు. జేసి ప్రభాకర్‌రెడ్డి శాసిస్తే.. భయపడే పరిస్థితుల్లో తాడిపత్రి ప్రజలు లేరని ఆయన స్పష్టం చేశారు. బానిసత్వం నుంచి స్వేచ్ఛను అందించాలన్న ప్రయత్నంలో భాగంగానే తాను ప్రశాంతత కోసం పని చేస్తున్నానన్నారు. తనపై ఇష్టాను సారంగా నోటి దూల చూపిస్తున్న వారికి 1985 నుంచి 2003 వరకు కేతిరెడ్డి పెద్దారెడ్డి ఎలా ఉండేవాడో అలాంటి రూపాన్ని ఎన్నికల తర్వాత చూపిస్తానని హెచ్చరించారు. పాత జీవితంలోకి వెళ్లకూడదనే తాను ఇంత కాలం శాంతంగా ఉన్నానని, ఎన్నికల తర్వాత కొంత కాలం పాటు పాత పెద్దారెడ్డి రూపం చూపిస్తానని వైసీపీ ప్రభుత్వం కాదు ఏ ప్రభుత్వం వచ్చినా తాను ఏంటో జెసి కుటుంబంతోపాటు వారి చుట్టూ ఉంటూ తమపై ఇష్టాను సారంగా మాట్లాడుతున్న వారికి చూపిస్తానని స్పష్టం చేశారు.

తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి నిరసన

- వైసీపీ జెండాలు తొలగిస్తుంటే అడ్డుకున్న పోలీసులు

మాట్లాడుతున్న జెసి ప్రభాకర్‌రెడ్డి ,జెసి ప్రభాకర్‌రెడ్డిని అరెస్టు చేస్తున్న పోలీసులు

అనంతపురం, డిసెంబర్ 27 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం జిల్లా తాడిపత్రి మున్సిపల్ చైర్మన్‌గా ఉన్న జెసి ప్రభాకర్‌రెడ్డి తమ మున్సిపాలిటీలో వైసీపీ జెండాలు తొలగించాలని పోలీస్‌స్టేషన్ బుధవారం నిరసన వ్యక్తం చేశారు. తమను అరెస్టు చేయండి అని నిరసన చేయడంతో పోలీసులు అదుపులో తీసుకొని ఇంటి వద్ద విచిపెట్టారు. వివరాల్లోకి వెళ్లే.. తాడిపత్రి పట్టణంలో కొత్త సంవతస్రం వేడుకలను జనవరి ఒకటో తేదీ ఘనంగా నిర్వహజంచేందుకు డివైడర్లు వద్ద ఉన్న వీధి దీపాలకు విద్యుత్తు దీపాలతో అలంకరించడానికి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి సన్నాహాలు ప్రారంభించారు. ఇందులో భాగంగా రెండు రోజుల క్రితం వీధిలైట్లకున్న వైఎస్ఆర్‌సిపి జిల్లాలను తొలగిస్తుండగా పోలీసులు అడ్డుకున్నారు. పోలీసులు అడ్డుకోవడంతో జెసి ప్రభాకర్‌రెడ్డి రోడ్డుపైన బైఠటాయించి నిరసన వ్యక్తం చేయడంతో రెండు రోజుల్లో సమస్యల పరిష్కరిస్తామని ట్రైనీ డిఎస్పీ హామీ ఇవ్వడంతో నిరసన విరమించారు. ఈ నేపథ్యంలో బుధవారం తాడిపత్రికి ఆర్డిఓ వెంకటేష్ రావడంతో మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్దుల్ రహీం ఆధ్వర్యంలో టిడిపి కౌన్సిలర్లు వినతిపత్రం అందజేసి తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఆర్డిఓ వెంకటేష్ మాట్లాడుతూ.. ఇది రాజకీయ వ్యవహారం అని తొలగించడానికి వీలు లేదని చెప్పడంతో జెసి ప్రభాకర్‌రెడ్డి టౌన్ పోలీస్‌స్టేషన్ వద్దకు వెళ్లి తనను అరెస్టు చేయండి అంటూ నినాదాలు చేశారు. పోలీసులు ఆయనను అదుపులోకి తీసుకొని ఇంటికి తరలిస్తుండగా మార్గ మధ్యంలో దిగి తన ఇంటికి నడుచుకుంటూ వెళ్లిపోయారు. ఈ సందర్భంగా జెసి ప్రభాకర్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. ఆర్డిఓ వెంకటేష్ వైస్ఆర్‌సిపి తొత్తని ఆరోపించారు. లంచాలు తీసుకోవడానికి తాడిపత్రికి వచ్చారని పేర్కొన్నారు. చట్ట ప్రకారం జెండాలు తొలగించడం వల్ల ఇబ్బందులు ఏవి ఉండవని తెలిసి కూడా అధికార పార్టీకి తొత్తుగా వ్యవహరించారన్నారు.

ప్రజల జీవితాలతో ఆటలాడుతున్న వైసిపి - మాజీ మంత్రి పల్లె

బాబూష్యూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కరపత్రాలను పంపిణీ చేస్తున్న మాజీమంత్రి పల్లె, ఎంఎల్‌సి బచ్చల పుల్లయ్య

శ్రీసత్యసాయిజిల్లా, డిసెంబర్ 27, ప్రభాతవార్త ప్రతినిధి:

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రజల జీవితాలతో వైసిపి ప్రభుత్వం ఆటలాడుతోందని, రాబోయే ఎన్నికల్లో ఈ ప్రభుత్వానికి గట్టిగా బుద్ధి చెప్పాలని తెదేపా పుట్టపర్తి నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం బుక్కపట్నం గ్రామంలో బాబూష్యూరిటీ, భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని పల్లెతో పాటు ఎంఎల్‌సి బచ్చల పుల్లయ్యతో కలసి నిర్వహించారు. చంద్రబాబు మహానాడులో ప్రకటించిన మినీమ్యానిఫెస్టోలోని సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. ప్రజల సమస్యలను తెలుసుకొని పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కక్షపూరిత రాజకీయాలను, అక్రమాలను అన్యాయాలను ప్రజలకు వివరిస్తున్నామన్నారు. తెదేపా అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి ఇంటికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తామని, ప్రతి మహిళకు ఆర్‌టిసి బస్సు ప్రయాణం ఉచితం చేస్తామని, నిరుద్యోగులకు నెలకు రూ.3 వేల చొప్పున భృతి కల్పిస్తామని, చదువుకునే పిల్లలకు ప్రతి ఒక్కరికీ రూ.15 వేలు చొప్పున ఇస్తామని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు సంవత్సరానికి రూ.18 వేలు అందిస్తామని, ప్రతి రైతన్నకు పంట పెట్టుబడి నిమిత్తం రూ.20 వేలు ఆర్థిక సాయం చేస్తామన్నారు. రాష్ట్రవిభజన అనంరతం కష్టాల్లో ఉన్న రాష్ట్రాన్ని చంద్రబాబు తన దీక్ష, దక్షతతో ప్రజలకు సురక్షణమైన పాలనను అందించి రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో నెంబర్-1గా నిలిపేందుకు కృషి చేస్తే, ముఖ్యమంత్రిగా జగన్ అధికారం చేపట్టాక ఉద్యోగులకు 1వ తేదిన జీతాలు కూడా ఇవ్వలేని దుస్థితికి తీసుకువచ్చాడన్నారు. చంద్రబాబును కేవలం కక్షపూరితంగానే జైల్లో పెట్టారని, 2024లో తెదేపా అధికారంలోకి వచ్చిన తరువాత ఎలాంటి వివక్ష లేకుండా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కార్యాలయాన్ని ముట్టడించిన అంగన్‌వాడీలు

అంగన్‌వాడీలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి

పుట్టపర్తిటౌన్, డిసెంబర్ 27, ప్రభాతవార్త

ఎన్నికల ముందు సిఎం జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలను నెరవేర్చాలని సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని గత 16 రోజులుగా తమన్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని రాష్ట్ర వ్యాప్తంగా అంగన్‌వాడీ వర్కర్లు సమ్మెబాట చేపట్టారు. అందులో భాగంగా బుధవారం నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే కార్యాలయముట్టడిని తమ సమస్యలు పరిష్కరించాలంటూ రోడ్డుపై బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం కార్యాలయం నుండి బయటకు వచ్చిన ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డికి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులకు అంగన్‌వాడీ డిమాండ్లపై వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వం అంగన్‌వాడీల 11 డిమాండ్లలో పదింటిని నెరవేర్చామని మసిపూసి మారెడుకాయచేస్తోందని, వాటిలో ముఖ్యంగా జీతాల పెంపు అంశమే లేకుండా మిగిలిన వాటిని పరిష్కరించామని చెబుతున్నారని, అలా చేస్తే గతంలో చంద్రబాబుకు ప్రజలు ఏ విధంగా బుద్ధి చెప్పారో రాబోయే రోజులలో ఈ ప్రభుత్వానికి కూడా అదే జరుగుతుందని సిపిఎం నేత ఇంతియాజ్ ఎమ్మెల్యే దృస్టికి తీసుకెళ్ళారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు బ్యాళ్ళ అంజి, నాగమణి, సుజాతలతో పాటు ఆరు మండలాల అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

క్రీడలతోనే ఆరోగ్యం,మానసిక ప్రశాంతత

- ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డి - అట్టహాసంగా పోలీస్‌స్పోర్ట్స్,గేమ్ మీట్ ప్రారంభం

క్రీడా జ్యోతిని వెలిగిస్తున్న ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డి , శాంతికపోతాన్ని ఎగురవేస్తున్న దృశ్యం

వాలీబాల్ ఆడుతున్న ఎస్‌పి

పుట్టపర్తి, డిసెంబర్ 27, ప్రభాతవార్త

పోలీసులు తమ నిత్యజీవితంలో క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలని, క్రీడలతోనే మానసిక ప్రశాంతతోపాటు చక్కటి ఆరోగ్యం చేకూరుతుందని జిల్లా ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం శిరసాని హిల్స్ పోలీస్ పరేడ్ గ్రౌండ్ నందు పోలీస్ స్పోర్ట్స్, గేమ్ మీట్ కార్యక్రమాన్ని ఎస్‌పి క్రీడా జ్యోతి వెలిగించి లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం శాంతి కపోతాలను ఎగురవేసి మార్చ్‌ఫాస్ట్ ద్వారా పోలీస్ గౌరవవందనాన్ని స్వీకరించారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎస్‌పి మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి క్రీడలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారని, పోలీసులు తమ దైనందిక జీవితంలో తప్పనిసరిగా క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. క్రీడలు జీవితంలో ఎంతో ఉపయోగపడతాయని, పోలీస్ శాఖలో స్పోర్ట్స్ కోటా క్రింద ఉద్యోగంలో చేరిన వారు ఉన్నారని, అలాంటి వారిని ప్రోత్సహించేలా ప్రతి సంవత్సరం ఈ పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. మంచి ప్రతిభకనబరచి రాష్ట్ర, దేశ స్థాయిలో రాణించే విధంగా పోలీస్ శాఖలోని క్రీడాకారులు కూడా ముందుకెళ్ళాలని ఎస్‌పి సూచించారు. ఈ సందర్భంగా పోలీస్ జట్లతో ఎస్‌పి పాల్గొని కొద్దిసేపు ఉత్సాహం నింపారు. అనంతరం పోటీలను ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో ఎస్‌పితో పాటు అదనపు ఎస్‌పి ఎన్.విష్ణు, డిఎస్‌పిలు వాసుదేవన్, పృథ్వి, ఎఆర్‌డిఎస్‌పి జడ్ విజయ్‌కుమార్, సిఐలు రాగిరి రామయ్య, కొండారెడ్డి, రాజేంద్రనాథ్ యాదవ్, ఆర్‌ఐలు రాజశేఖర్ రెడ్డి, టైటాస్, నారాయణ, ఆర్‌ఎస్‌ఐలు వెంకటేశ్వరరావు, రాజు, ప్రతాప్ సింగ్, ఎఎస్‌ఐ శ్రీరాములు, ధర్మవరం, హిందూపురం, పుట్టపర్తి, కదిరి, పెనుకొండ, సబ్ డివిజన్‌లోని ఎస్‌ఐలు, పోలీస్ సిబ్బంది, ఎఆర్‌సిబ్బంది పాల్గొన్నారు.

సమవేశంలో మాట్లాడుతున్న జిల్లా ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డి

02ATP27_02ATP27.qxd 27-12-2023 PM 10:27 Page 1

ఘనంగా అయ్యప్ప మండల పూజ

కళ్యాణదుర్గం టౌన్, డిసెంబర్ 27 ప్రభాతవార్త

మండల పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఉన్నం

మండల కేంద్రంలోని అయ్యప్పస్వామి దేవాలయంలో బుధవారం మండల పూజా కార్యక్రమాన్ని అయ్యప్ప స్వామి మాలధారులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్ప మాల ధార స్వాములు అయ్యప్పస్వామి పాటలను ఆలపించారు. ఈ కార్యక్రమానికి టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు ఉన్నం హనుమంతరాయ చౌదరి, సతీమణి ఉన్నం లక్ష్మిదేవి హాజరై స్వామివారిని దర్శించుకుని పండల పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.

యేసు క్రీస్తు జన్మదినం సందర్భంగా బోదనలు

కళ్యాణదుర్గం టౌన్, డిసెంబర్ 27 ప్రభాతవార్త

బోదిస్తున్న చల్లా కిషోర్ చౌదరి

యేసుక్రీస్తు జన్మదినము ద్వారా శాంతి క్షమ, దయ, కరుణ, ప్రేమ పంచేది రాష్ట్ర ఉత్తమ సామాజిక సేవా అవార్డు గ్రహీత చల్లా కిషోర్ చౌదరి అనంతపురం క్రైస్టు బిలివర్ చర్చిలో, కళ్యాణదుర్గంలోను, శెట్టూరు మండలం, బచ్చేహళ్లి, చిన్నంపల్లి తదితరపట్టణ, గ్రామాలలో వేలాదిగా పాల్గొన్న విశ్వాసులను ఉద్దేశించి యేసు జననం మానవాళికి వెలుగులు పంపించింది అని బైబిల్‌లోని విషయాలు సుహర్తికుడు చల్లా కిషోర్ చౌదరి బోడించారు. పాస్టర్ నథినియేలు వాఖ్యము బోధించారు. అనంతరం కళ్యాణదుర్గం చర్చ్ కమిటీ అధ్యక్షులు చల్లా రాజశేఖర్‌చౌదరి వృద్దులకు, రోగులకు బ్రెడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సువార్తికులు, కిరణ్‌చౌదరి, సెలిన చౌదరి, ప్రెస్కిల్లా, రోజ్లీ రాజేష్, జూషువా సాల్మన్‌రాజు, సాల్మన్ పద్మాకర్‌రాజు, పాస్టర్స్ జాన్‌పాల , ఇస్సాక్, ఓబధ్య, అజర్య, సంతోష్‌లు పాల్గొన్నారు.

జనసేనాపార్టీ బహిరంగసభకు అనూహ్య స్పందన

బ్రహ్మసముద్రం డిసెంబర్ 27 ప్రభాతవార్త,

జనసేనా జండా అవిష్కరిస్తున్న దృశ్యం

మండల కేంద్రంలో జనసేనా పార్టీ జండా అవిష్కరణ,కార్యక్రమం జనసేనా పార్టీ ఉపాధ్యక్షుడు, మీడియా కోఆర్డినేటర్ రాయుడు అధ్వర్యంలో బహిరంగసభకు అనూహ్య స్పందన వచ్చిందని జనసేనాపార్టీ నాయకులు అన్నారు.మండల కేంద్రంలోని అంబెద్కర్ విగ్రహానికి పూలమాలవేసిన అనంతరం జండా అవిస్కరణ చేశారు అనంతరం తెలుగుదేశం కళ్యాణదుర్గం ఇన్‌ఛార్జ్ ఉమామహేశ్వర నాయుడు కార్యక్రమంలో మాట్లాడుతూ జనసేనా,తెలుగుదేశంపార్టీ కలిసికట్టుగా శ్రమించి కళ్యాణదుర్గంలో తెలుగుదేశం జండా ఎగిరేలా కలిపికట్టుగా పనిచేద్దాం అని అన్నారు.అనంతరం జనసేనా నాయకులు మాట్లాడుతూ వైసీపి పాలనలో అభివృద్ధి అటకెక్కిందని నిరుద్యోగులు పెరిగిపోయారని అన్నారు.ఈ కార్యక్రమంలో 5మండలాల జనసేనా కార్యకర్తలు,తెదేపా నాయకులు పెద్దఎత్తున పాల్గోన్నారు

కుష్టువ్యాధులను గుర్తించే సర్వే

గుమ్మఘట్ట, డిసెంబర్ 27 ప్రభాతవార్త

సర్వే చేస్తున్న దృశ్యం

రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు, కుష్టు వ్యాధులను గుర్తించే సర్వే కార్యక్రమం (ఎల్‌సిడిసి) ఈ నెల 27 నుంచి 2024 జనవరి 12వ తేది వరకు అన్ని సచివాలయం గ్రామాలలో ఆయా ఎఎన్‌ఎంఎస్, ఎంఎల్‌పి హెచ్‌పి స్టాఫ్ ఆధ్వర్యంలో ఆశా వర్కర్లు చేయుదురు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు సర్వేలో ఇంటి ఇంటికి తిరిగి కుష్టు వ్యాధి లక్షణాలు అనుమానము ఉన్నవారిని గుర్తించి, వారిని వ్యాధినిర్ధారణకొరకు పిహెచ్‌సి గుమ్మ ఘట్టకు రెఫర్ చేయుదురు. వ్యాధి నిర్ధారణ అయినచో వారికి ఉచితంగామందులు పంపిణీ చేయుదురు. కావున ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలెనని వైద్యాధికారి డాక్టర్‌రమేష్, డాక్టర్‌బాలాజీనాయక్‌తెలిపారు. ఈ కార్యక్రమంలో కమ్యునిటీ హెల్త్ ఆఫీసర్ మురళీధర్, సూపర్‌వైజర్లు, ఎఎన్‌ఎంలు, ఎంఎల్‌పిహెచ్ స్టాఫ్ ఆయా సచివాలయంలో పర్యవేక్షణ చేయు చున్నారు.

నియోజకవర్గం ఓటర్ల సంఖ్య 2,58,826తుది జాబితా ప్రకటించిన ఈఆర్‌ఓ....

రాయదుర్గం, డిసెంబర్ 27 ప్రభాతవార్త:

సమావేశంలో మాట్లాడుతున్న అధికారులు...

నియోజకవర్గంలో వచ్చే ఏడాది సాధారణ ఎన్నికల్లో 2,58,826తమ ఓటు హక్కును వినియోగించుకున్నట్లు రాయదుర్గం నియోజకవర్గం ఈఆర్‌ఓ కరుణకుమారి పేర్కొన్నారు. బుధవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఓటర్ తుది జాబితా ప్రకటనపై ఆర్‌పార్టీ మీటింగ్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 16,115చేర్పులు, 16,967తొలగింపు, 20,444ఇతర దరఖాస్తులు అందినట్లు ఆమె తెలిపారు. అభ్యంతరాలు ఉంటే నియోజకవర్గంలో అన్ని మండలాల తహసీల్దార్ కార్యాలయం వద్ద ప్రకటించినట్లు అభ్యంతరాలు ఉంటే ఫిర్యాదు చేయాలని కోరారు. ప్రస్తుతం తుది జాబితా ఇక ముందు వచ్చే దరఖాస్తులను జాగ్రత్తగా పరిశీలించి నమోదు చేయాలని పేర్కొన్నారు. ఎంవిఎస్‌డి పోర్టర్లు తమ ఓటును పరిశీలించుకోవచ్చని ఆమె సూచించారు. ప్రతి తహసీల్దార్ కార్యాలయం ఈవిఎంలు అందుబాటులో ఉంటాయని ఓటు వేయడానికి తెలిపారు. గ్రామాల్లో కూడా ఈవిఎంల ద్వారా అవగాహన కల్పించాలని బిఎస్పీ పార్టీ అధ్యక్షులు ఉలిగప్ప కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ దివాకర్‌రెడ్డి, తెలుగుదేశం పార్టీ తరుపున జిల్లా అధికార ప్రతినిధి పొరాళ్ల పురుషోత్తం, టౌన్ కార్యదర్శి ఇనాయత్, సిపిఐ తరుపున దుర్గన్న, బిజెపి, సిపిఎం నాయకులు పాల్గొన్నారు.

కదిరిదేవరపల్లి-తిరుపతి రైలు పాక్షిక రద్దు గడువు మరో నెలరోజులు పొడిగింపు....

రాయదుర్గం, డిసెంబర్ 27 ప్రభాతవార్త:

కదిరిదేవరపల్లి, సిద్దాపూర్ స్టేషన్ల వద్ద రైలు మార్గ నిర్మాణపు పనులు జరుగుతున్న దృష్ట్యా కదిరిదేవరపల్లి-తిరుపతి రైలు పాక్షిక రద్దు గడువును మరో నెలరోజుల పాటు పొడిగించినట్లు నైరుతి రైల్వే హుబ్లీ డివిజన్ చీఫ్ పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ డాక్టర్ మంజునాథ్ కనమడి బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. తిరుపతి-కదిరిదేవరపల్లి నడుమ ప్రయాణించనున్న ట్రైన్ నెంబర్07589/07590రైలు కదిరిదేవరపల్లి, సిద్దాపూర్ వద్ద మరమ్మత్తు పనుల కారణంగా ఇదివరకు డిసెంబర్ మొదటి తేదీ నుండి 31వ తేదీ వరకు గుంతకల్లు-కదిరిదేవరపల్లి స్టేషన్ల నడుమ పాక్షికంగా రద్దు చేయబడింది. అయితే మరమ్మత్తు పనులు కొనసాగుతున్న దృష్ట్యా మరో నెల రోజులపాటు అనగా జనవరి మొదటి తేదీ నుండి ఫిబ్రవరి ఒకటవతేదీ వరకు ఈ రైలు గుంతకల్లు, కదిరిదేవరపల్లి మధ్య ప్రయాణించదని నైరుతి రైల్వే సిపిఆర్‌ఓ ప్రకటనలో తెలిపారు. ఈ రైలు గుంతకల్లు-తిరుపతి నడుమ మాత్రమే ప్రయాణిస్తుందని, ప్రయాణికులు ఈ మార్పును గమనించాలని ఆయన ప్రకటనలో పేర్కొన్నారు.

మున్సిపాలిటి అభివృద్ధి కోసం రూ.20కోట్ల నిధులు మంజూరు....

రాయదుర్గం, డిసెంబర్ 27 ప్రభాతవార్త:

పట్టణ మున్సిపల్ పరిధిలోని డ్రైనేజీలు, సిసిరోడ్లు అభివృద్ధి కోసం రూ.20కోట్లు నిధులు మంజూరైనట్లు స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. పట్టణ అభివృద్ధి కోసం రూ.20కోట్లు నిధులు మంజూరు చేసినందుకు ఆయన ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

శ్రీ అయ్యప్ప స్వామికి పడిపూజ మహోత్సవం...

కణేకల్లు, డిసెంబర్ 27 ప్రభాతవార్త:

పూజలు నిర్వహిస్తున్న స్వాములు...

మండల కేంద్రంలోని చెరువు కట్ట రోడ్డులో వెలసిన శ్రీ అయ్యప్పస్వామి దేవాలయం నందు బుధవారం సందర్భంగా స్వామివారికి పడిపూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయానే స్వామివారికి పంచామృతాభిషేకం, భస్మాభిషేకం, నైయ్యాభిషేకం తదితర పూజలు నిర్వహించి సాయంత్రం ప్రతిష్టించిన పడిని పూలతో అలంకరించి లోకేష్‌స్వామి పడిపూజ నిర్వహించి పూజలు నిర్వహించారు. అనంతరం వంశీస్వామికి శక్తి ప్రసాదం చేయించారు. ఈ కార్యక్రమంలో ఆలయ గురుస్వామి తిక్కన నాగప్ప, మల్లికార్జున, స్వాములు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపిన ఏపిఐఐసి ఛైర్మెన్ మెట్టు...

రాయదుర్గం, డిసెంబర్ 27 ప్రభాతవార్త:

ఏపిఐఐసి ఛైర్మెన్‌గా మెట్టు గోవిందరెడ్డిని మరోసారి కొనసాగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో తనకు మరోసారి ఈ అవకాశం కల్పించినందుకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి ఏపిఐఐసి ఛైర్మెన్ మెట్టు గోవిందరెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలలిపారు.

అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి మున్సిపల్ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి.. సిఐటియు

రాయదుర్గం, డిసెంబర్ 26 ప్రభాతవార్త:

రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపాలిటిలలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ పారిశుద్ధ్య కార్మికులకు అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేయాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి బి. మల్లికార్జున డిమాండ్ చేశారు. మంగళవారం మున్సిపల్ కార్మికులు రాష్ట్ర వ్యాప్తంగా తలపెట్టిన నిరవధిక సమ్మె మొదటి రోజులో భాగంగా పట్టణంలోని ఔట్సోర్సింగ్ పారిశుద్ధ్య కార్మికులు మరియు ఇంజనీరింగ్ కార్మికులతో స్థానిక వినాయక కూడలి నుండి పాత మున్సిపల్ కార్యాలయం వరకు తమ సమస్యలను పరిష్కరించాలంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించి మున్సిపల్ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన శిబిరంలో బైఠాయించారు. అనంతరం మల్లికార్జున మాట్లాడుతూ ప్రతిపక్ష నేత హోదాలో ఉన్న జగన్‌మోహన్‌రెడ్డి మున్సిపల్ కార్మికులకు వైయస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన ఆరు నెలల్లోనే కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేస్తామని హామీ ఇచ్చారని, ముఖ్యమంత్రి హోదాలో ఉన్నప్పుడు పారిశుద్ధ కార్మికులు చేసే పనులు ఎవరు చేయలేరని వారు చేసే పనులకు లక్ష రూపాయలు జీతం ఇచ్చిన తక్కువేనని చెప్పిన ముక్యమంత్రి అధికారంలోకి వచ్చి నాలుగున్నర సంవత్సరాలు కావస్తున్న మున్సిపల్ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం బాధాకరమని తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి స్పందించి మున్సిపల్ కాంర్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు చోరువ చూపాలని, అదే విధంగా మున్సిపల్ పారిశుద్ధ్య, ఇంజనీరింగ్ కార్మికులను రెగ్యులర్ చేయాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను వర్తింపచేయాలని, కార్మికులకు ఇల్లు ఇల్లా స్థలాలను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తక్షణమే ఈ డిమాండ్లను సానుకూలంగా పరిష్కరించాలని, లేని పక్షంలో మున్సిపల్ కార్మికులు చేస్తున్న ఈ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. మున్సిపల్ కార్మికులు చేస్తున్న సమ్మెకు సిపిఎం సీనియర్ నాయకులు ఎన్. నాగరాజు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు తిప్పేస్వామి, మల్లేష్, రాము, తిప్పేరుద్ర, శీన, నరసింహులు, ఆదిలక్ష్మి, సిద్ద మరియు పారిశుద్ధ్య, ఇంజనీరింగ్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

కర్ణాటక మద్యం ప్యాకెట్లు స్వాధీనం

చిలమత్తూరు, డిసెంబర్ 27 ప్రభాతవార్త

స్వాధీనం చేసుకున్న మద్యాన్ని చూపుతున్న ఎస్ఐ

మండలంలోని కొడికొండ చెక్‌పోస్టు వద్ద అక్రమంగా తరలిస్తున్న కర్ణాటక మద్యం ప్యాకెట్లను బుధవారం స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ గంగాధర్ తెలిపారు. గోరంట్ల మండలం పుట్టగుండ్లపల్లి గ్రామానికి చెందిన నాగార్జున అనే వ్యక్తి అక్రమంగా కర్ణాటక మద్యం తరలిస్తుండడంతో దాడులు జరిపి అతన్ని అదుపులోకి అతని వద్ద నుండి 90 మద్యం ప్యాకెట్లను స్వాధీనం చేసుకుని అతనిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. ఈ దాడుల్లో సిబ్బంది పాల్గొన్నారు.

ఆటోను ఢీకొన్న ద్విచక్రవాహనం

- ఒకరు మృతి పలువరికి గాయాలు

పుట్టపర్తి టౌన్, డిసెంబర్ 27, ప్రభాతవార్త

పుట్టపర్తి మండల పరిధిలోని నిడుమామిడి సమీపంలో ఆటోను ఢీకొని

సంఘటనా స్థలంలోనే మహిళ మృతిచెందిన దృశ్యం

ఒకరు మృతి చెందగా, నలుగురికి తీవ్ర గాయాలు అయ్యాయి. స్థానికులు తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. కొట్టపల్లి గ్రామానికి చెందిన కూలీలు తరచూ వ్యవసాయ పనులకు కొత్తచెరువు మండలం ఎర్రపల్లి గ్రామానికి వెళ్ళే వారని, ఇదే క్రమంలో బుధవారం సాయంత్రం పనులు ముగించుకొని కొట్లపల్లికి తిరిగి వస్తున్న తరుణంలో నిడుమామిడి సమీపంలోని బోడిదిన్న వద్ద వెనుక వైపు నుండి అతివేగంగా వచ్చిన ద్విచక్రవాహనం ఆటోను ఢీకొనడంతో అందులో కూర్చొన్న వారిని బలంగా తగలడంతో కొట్లపల్లి గ్రామానికి చెందిన వ్యవసాయ కూలీ రాములమ్మ అక్కడికక్కడే మృతి చెందగా, ప్రక్కనే ఉన్న గంగమ్మ, లక్ష్మమ్మలకు గాయాలయ్యాయి. గాయపడిని వారిని వెంటనే శ్రీసత్యసాయిసూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనపై పుట్టపర్తి రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

శరణుఘోషతో మార్మోగిన అయ్యప్ప ఆలయాలు

-ఘనంగా మండల పూజా వేడుకలు

హిందూపురం, డిసెంబర్ 27 ప్రభాతవార్త

శబరిమల పుణ్యక్షేత్రంలో డిసెంబర్ 27వతేదీన మండల పూజ ప్రతి ఏటా నిర్వహిస్తున్న క్రమంలో హిందూపురం ప్రాంతంలో మొట్టమొదటి అయ్యప్ప క్షేత్రం కిరికెర మణికంఠ ఆలయంలో వైభవంగా మండల పూజ వేడుకలను బుధవారం నిర్వహించారు. అదేవిధంగా బెంగుళూరు రోడ్డులోని అయ్యప్ప ఆలయం, కట్టకింద అయ్యప్ప ఆలయాల్లో కూడా మండల పూజలు ఘనంగా జరిగాయి. కిరికెర స్వామివారి బాలరూప మూలవిరాట్‌కు బెంగుళూరు నుండి తెప్పించిన పూలతో ప్రత్యేక పుష్పాలంకరణ చేశారు. వివిధ దేవతల హోమాలను నిర్వహించారు. భారీ సంఖ్యలో తరలివచ్చిన అయ్యప్పస్వాములు చేసిన భజనలు ఆ ప్రాంతమంతా శరణుఘోషతో మారుమోగాయి. తదుపరి కలశాభిషేకం, మహామంగళహారతి, అన్నసంతర్పణ చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు సడియప్పన్, గురుస్వామి జిటి శ్రీనివాసులు, ముఖ్యసలహాదారు జీర్ల ప్రకాష్, సర్పంచు మూర్తి, బసంపల్లి మధుసూదన్‌రెడ్డి, గౌరవాధ్యక్షులు రామచంద్రారెడ్డి, మున్సిపల్‌చైర్‌పర్సన్ ఇంద్రజ, వైసిపి సీనియర్ నేత కొండూరు వేణుగోపాలరెడ్డి, నక్కలపల్లి శ్రీరామరెడ్డి, టిడిపికి చెందిన అంబికా లక్ష్మినారాయణ, బేవనహళ్లి ఆనంద్, తదితరులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

బాలకృష్ణ ఇంటి వద్ద అంగన్‌వాడీ ఉద్యోగుల ధర్నా

-ఫోన్‌లో మాట్లాడిన ఎమ్మెల్యే

హిందూపురం టౌన్, డిసెంబర్ 27 ప్రభాతవార్త

రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు అంగన్‌వాడీ ఉద్యోగులు బుధవారం స్థానిక ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఇంటి వద్ద ధర్నా చేపట్టారు. పాత బిపిఎల్ షోరూం నుండి ఎమ్మెల్యే నివాసం వరకు రెండు కిలోమీటర్ల మేర ర్యాలీ చేశారు. బాలకృష్ణ తమతో మాట్లాడేంతవరకు ఆందోళన విరమించబోమని వారు పట్టుబట్టడంతో టిడిపి పట్టణాధ్యక్షులు డిఇ రమేష్‌కుమార్ చొరవ తీసుకుని బాలయ్యకు సమాచారం అందించారు. ఫోన్ లైన్‌లోకి వచ్చిన బాలయ్య అంగన్‌వాడి ఉద్యోగులతో ఫోన్‌లో మాట్లాడుతూ మీ డిమాండ్ల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామని హామి ఇచ్చారు. మూడు నెలల్లో తమ ప్రభుత్వం వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడివర్కర్స్ అండ్ హెల్పర్స్‌అసోసియేషన్ జిల్లాకార్యదర్శి సంపూర్ణమ్మ, ఏఐటియుసి జిల్లాఅధ్యక్షులు వినోద్, బాబు, తదితరులు పాల్గొన్నారు.

జాతీయ రహదారి వద్ద బొలేరో.. బైకు ఢీ

బెలుగుప్ప, డిసెంబర్ 27 ప్రభాతవార్త

ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వ్యక్తి

మండల పరిధిలో గుండ్లపల్లి జాతీయ రహదారి కెంచన్ నుంచి బైకు మీదుగా కళ్యాణదుర్గంకు వెళ్తూ ఉండగా కళ్యాణదుర్గం నుంచి వస్తున్న బొలేరో వాహనం ఢీ కొనడంతో అక్కడికక్కడే కిందకి పడి చెవిలో నుంచి రక్తం రావడం వల్ల అక్కడ నుంచి కళ్యాణదుర్గం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా మెరుగైన వైద్యం కోసం అనంతపురం పెద్దాసుపత్రికి తరలించి కేసు నమోదు చేస్తామని పోలీసులు తెలిపారు.

కుష్టి వ్యాధిపై అవగాహన సదస్సు

బెలుగుప్ప, డిసెంబర్ 27 ప్రభాతవార్త

కుష్టి వ్యాధి లక్షణాలు గల పోస్టర్లు విడుదల చేస్తున్న దృశ్యం

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డా. కార్తిక్‌రెడ్డి ఆధ్వర్యంలో కుష్టి వ్యాధి లక్షణాలపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సమావేశానికి ఆశావర్కర్లు, ఎఎన్‌ఎంలు పాల్గొని ఈ సందర్భంగా డాక్టర్ కార్తిక్‌రెడ్డి మాట్లాడుతూ.. ఈ కుష్టి వ్యాధి లక్షణాలు చర్మంపై స్పర్శలేని గోదుమరంగు మచ్చలు, మందగా మెరిసే జిడ్డుగల చర్మం, బత్తాయి తొక్కలాగా ఉండడం, చెవులు, వీపుపై నొప్పిలేని బుడిపెలు, కనుబొమ్మలు, కనురెప్పల రాలిపోవ డం, కనురెప్పలు మూత ప డకపోవడం, ముక్కుదిబ్బడ, ముక్కులో నుంచి రక్తం పడటం, కాళ్లు, చేతులు తిమ్మర్లు కలిగి ఉండటం, చేతుల నుంచి వస్తువులు జారిపోవడం, కాళ్లకు చెప్పులు జారిపోవడం వంటి లక్షణాలు ఉంటాయని, 27/12/2023 నుంచి 12/1/2024 వరకు మండలంలో మూడుటీంలుగా విడిపోయి ఆ గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి 25 నుంచి 30 ఇళ్లను ప్రతి ఒక్కరూ పరిశీలించాలని, పట్టణప్రాంతాల్లో ఉన్న వారిని సైతం చూడాలని తెలిపారు. ప్రతి టీం ఈ కుష్టి వ్యాధికి సంబంధించిన వారిని కనిపెట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రియాంక, ఎంపిహెచ్‌ఈఓ విజయ్‌కుమార్, ఎంపిహెచ్‌ఓ వెంకటరమణ, పిహెచ్‌ఎన్ సరోజమ్మ, వసంత, ఎఎన్‌ఎం తదితర ఆశావర్కర్లు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికులకు జగన్ ఇచ్చిన హామీలు అమలు చేయాలి

-సిఐటియు పట్టణ కార్యదర్శి పైపల్లి గంగాధర్

పుట్టపర్తి టౌన్, డిసెంబర్ 27, ప్రభాతవార్త

నిరసన దీక్షా శిబిరంలో మాట్లాడుతున్న సిఐటియు పట్టణ కార్యదర్శి పైపల్లి గంగాధర్

వుఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి తన పాదయాత్రలో మున్సిపల్ కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని సిఐటియు పట్టణ కార్యదర్శిపైపల్లి గంగాధర్ డిమాండ్ చేశారు. బుధవరాం మున్సిపల్ కార్యాలయం ముందు చేపట్టిన కార్మికుల నిరవధిక సమ్మె రెండవ రోజు కొనసాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మున్సిపల్ కార్మికులు గొంతెమ్మ కోరికలు ఏమీ కోరలేదని, స్వయంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలనే నెరవేర్చాల్సిందిగా కోరుతున్నారన్నారు. పారిశుద్ధ్య కార్మికులు, డ్రైనేజీ, ఇంజనీరింగ్ కార్మికులు అవుట్ సోర్సింగ్ విధానం రద్దు చేసి పర్మినెంట్ కార్మికులుగా నియమించాలని తాము డిమాండ్ చేస్తున్నామన్నారు. కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందని, ఆ మేరకు అమలు పరచాలన్నారు. పారిశుద్ధ్యానికి మారుపేరుగా ఉన్న పుట్టపర్తిలో నేడు ఎక్కడ చూసిన డ్రైనేజీలు పొంగిపొర్లుతున్నాయని, ఉన్నతాధికారులు ఈ సమస్యను పట్టించుకోవడం లేదన్నారు. మృతి చెందిన కార్మికుల కుంటుంబాల్లో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాలు వారికి వర్తింపజేయాలన్నారు. కార్మికుల సమస్యలను ప్రభుత్వం స్పందించి పరిష్కరించాలని, వారి సమ్మెకు తాము పూర్తిగా మద్దతు ఇస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ, జనసేన జిల్లా కార్యదర్శి అబ్దుల్లా, నియోజకవర్గ నాయకులు రాము, డాక్టర్ తిరుపతేంద్ర, మున్సిపల్ కార్మికుల యూనియన్ నాయకులు రామయ్య, పెద్దన్న గోవిందు, నరసింహులు, వెంటకేశు, నాగార్జున, పోతులయ్య తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ భవనాన్ని మాకు అప్పగించండి..!

-భీమ్ రావు ఎస్సీ కమ్యూనిటీ హాల్ కమిటీ

ఉరవకొండ, డిసెంబర్ 27 ప్రభాతవార్త

విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న భీమ్‌రావు ఎస్సీ కమ్యూనిటీ హాల్ కమిటీ బాధ్యులు

పట్టణంలోని ఎస్సీల వివాహాది శుభకార్యాలు నిర్వహించుకోవడానికి నిర్మించిన అంబేద్కర్ భవన్ (అంబేద్కర్ భవనం కమ్యూనిటీ హాలు)ను మాకు అప్పగించాలని భీమ్ రావు ఎస్సీ కమ్యూనిటీ హాల్ కమిటీ అధ్యక్షులు యం.కె.మల్లికార్జున, ఉపాధ్యక్షులు టి.గంగాధర్, కార్యదర్శి యం.చెన్నకేశవులు కోరారు. బుధవారం వారు కమిటీ ఇతర బాధ్యులతో కలిసి స్థానిక అంబేద్కర్ భవనం ఆవరణంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. ఎస్సీలు వివాహాది శుభకార్యాలు జరుపుకోవడానికిగాను ప్రభుత్వం కట్టించిన అంబేద్కర్ భవనాన్ని 1991 జనవరి 9న అప్పటి సాంఘిక సంక్షేమశాఖ మంత్రి యం.లక్ష్మిదేవమ్మ ప్రారంభించారన్నారు. అప్పటి నుండి కొన్నేళ్ళ పాటు భవనాన్ని శుభకార్యాలకు వినియోగించుకోవడం జరిగిందన్నారు. అయితే ఆ తరువాత ఏం జరిగిందో తెలియదుగాని భవనం కాస్త ఎస్సీలకు ఉపయోగపడకుండా పోయిందన్నారు. అంబేద్కర్ భవనాన్ని తిరిగి ఎస్సీలకు ఉపయోగపడేలా చేయడానికి భీమ్ రావు ఎస్సీ కమ్యూనిటీ హాల్ కమిటీను కొత్తగా ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. అంబేద్కర్ భవనంలో ప్రస్తుతం బీసీ బాలుర కళాశాల హాస్టల్ నిర్వహిస్తున్నారని సంబంధిత అధికారులు భవనాన్ని తమకు అప్పగించాలని కోరారు. ఈ సమావేశంలో కమిటీ సహాయ కార్యదర్శులు యం.ఓబులేసు, యం.పెద్దన్న, కోశాధికారి పి.దివాకర్, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు యం.రమేష్‌బాబు, టి.రామాంజినేయులు, యం.మారుతి, యం.వెంకటేశులు, యం.చంద్రశేఖర్, యం.తిప్పయ్య. టి.రామాంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

జీతాన్నైనా పెంచండి.. జైలుకైనా పంపించండి..

- అంగన్‌వాడీల నినాదాలు

మడకశిర టౌన్, డిసెంబర్ 27 ప్రభాతవార్త

ఎమ్మెల్యే తిప్పేస్వామి సతీమణికు వినతిపత్రాన్ని అందజేస్తున్న అంగన్‌వాడీలు

అంగన్‌వాడీల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చకపోతే రాబోయే ఎన్నికల్లో సీఎం జగన్‌మోహన్ రెడ్డిని గద్దె దించడం ఖాయమని అంగన్‌వాడీలు పేర్కొన్నారు. ఎన్నికల ముందు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలను వెంనటే నెరవేర్చాలని, పనికి తగ్గ కనీస వేతనం వెంటనే చెల్లించాలని, గత 16 రోజులుగా తమ న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని, రాష్ట్ర వ్యాప్తంగా అంగన్‌వాడీ వర్కర్లు సమ్మె బాట పట్టారు. ఇందులో భాగంగా నిన్నటిరోజు మంత్రి బొత్స సత్యనారాయణతో జరిగిన చర్యలు విఫలంకావడంతో, రాష్ట్రవ్యాప్తంగా తమతమ నియోజకవర్గాల్లోని ఎమ

ఆడుదాం ఆంధ్ర క్రీడాపోటీలను సద్వినియోగం చేసుకోండి - ఎంపిడిఓ నిర్మలాకుమారి

శింగనమల, డిసెంబర్ 27 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడిఓ నిర్మ లాకుమారి పేర్కొన్నారు. మండల వ్యాప్తంగా రెండవ రోజు ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలు కొనసాగాయి. బుధవారం ఎంపిడిఓ నిర్మలాకుమారి మండల పరిధిలోని పెరవళి శింగనమల మండల కేంద్రంలో జరుగుతున్న క్రీడా పోటీలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. క్రీడల వల్ల మానసిక ఉల్లాసం, సోదరభావం పెరు గుతుందని, రాష్ట్ర ప్రభుత్వం ఒక మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. విజేతగా నిలిచే జట్లకు క్రీడాకారులకు అందజేసే సర్టిఫికెట్లు చాలా విలువైనవని ఆమె తెలిపారు. కావున విద్యార్థులు కచ్చితంగా పోటీలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆమె వెంట ఎంఈఓ-2 శివ ప్రసాద్, పంచాయితీ కార్యదర్శి రామాంజులు, ఆకు లేడు పంచాయితీ కార్యదర్శి రామాంజులు, పిడి నందకుమార్, సోదనపల్లి పంచాయితీ కార్యదర్శి నర్మద, పిడి బయపురెడ్డి, హర్షవర్ధన్, ఆదినారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

క్రీడా పోటీలను తిలకిస్తున్న ఎంపిడిఓ నిర్మలాకుమారి

క్రీడా పోటీలను తిలకిస్తున్న ఎంపిడిఓ నిర్మలాకుమారి

క్రీడలతో మానసిక ఒత్తిడి అంత దూరం అవుతుంది పంచాయితీ కార్యదర్శులు ముత్యాలరెడ్డి,మహేశ్వరరెడ్డి

అనంతపురం రూరల్, డిసెంబర్ 27ప్రభాతవార్త:

క్రీడలతో మానసిక ఒత్తిడి అంత దూరం అవుతుందని డిఎల్డిఓ ఓబుళమ్మ, ఎంపిడిఓ వై.పుల్లయ్య, పంచాయితీ కార్యదర్శులు ముత్యాలరెడ్డి, మహేశ్వరరెడ్డి పేర్కొన్నారు. అనంత రూరల్ మండలం రూరల్ గ్రామంలో ఆడుదాం ఆంధ్ర క్రీడ పోటీ లను బుధవారం వారు ప్రారం భించారు.ఇక్కడ సోమలదొడ్డి ,తాటిచెర్ల, రాజీవ్‌కాలనీ,రూరల్ పంచాయితీల్లోని క్రీడకారులు పోటీలలో పాల్గొన్ని ఆటలు ఆడారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ క్రీడలతో మానసిక ఒత్తిడి దూరం అవుతుందనే ఉద్దేశ్యంతో సిఎం జగన్ మోహన్‌రెడ్డి ఈ బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. క్రికెట్, కబడ్డీ,ఖోఖో, వాలీబాల్ క్రీడాపోటీలు జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో పిఈటీలు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆడుదాం ఆంధ్ర పోటీలను ప్రారంభిస్తున్న అధికారులు.

ఏపిఎల్ అండర్-16 బాలికల క్వార్టర్ ఫైనల్ మ్యాచ్ రాప్తాడు(ఏఎస్‌వి) విజయం పాథించింది - కె.మధు ఆచారి,ఏడిసిఏ సెక్రటరీ

అనంతపురం క్లాక్‌టవర్, డిసెంబర్ 27,ప్రభాతవార్త: అనంతపురం డిస్ట్రిక్ క్రికెట్ అసోసియేషన్ ఏపిఎల్ అండర్-16 బాలికల క్వార్టర్ ఫైనల్స్ మ్యాచ్ మల్టీ పర్పస్ గ్రౌండ్‌లో రాప్తాడు (ఎఎస్‌వి) వర్సెస్ నార్పల మధ్య మ్యాచ్ జరిగింది.టాస్ గెలచి రాప్తాడు (ఎఎస్‌వి) బ్యాటింగ్ ఎంచుకుంది. రాప్తాడు (ఎఎస్‌వి) 30 ఓవర్ల లో 5 వికెట్లు కోల్పోయి 311 పరుగులు చేశారు.బి.నేహా తన బ్యాటింగ్ నైపుణ్యంతో 99 బంతుల్లో 31 పోర్లు,2 సిక్సర్లుతో 171 పరుగులు చేసింది.ఇ. పూర్ణచంద్రిక 43 బంతుల్లో 10 పోర్లతో 52 పరుగులు చేసింది.నార్పల జట్టు 18.5 ఓవర్లలో 10 వికెట్లు కోల్పోయి 104 పరుగులు చేశారు.జిఎస్.తేజశ్రీ 47 పరులు చేసింది.ఎ.మన్వీత తన అద్భుతమైన స్పెల్‌తో లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్ 5 ఓవర్లలో 23 పరుగులు ఇచ్చి 5 వికెట్లు తీసుకుంది.రాప్తాడు(ఎఎస్‌వి) 207 పరుగులతో గెలచి సెమిఫైనల్స్‌కు అర్హత సాధించాంది.30 డిసెంబర్‌న సెమిఫైనల్స్ రాప్తాడు(ఎఎస్‌వి) వర్సెస్ కదిరి మధ్యహ్నం 1 గంటకు,ఎస్ఎస్‌బిఎన్ అనంతపురం వర్సెస్ జిఎమ్‌సిఎ గుంతకల్ ఉదయం 8 గంటలకు జరుగును.

నేహా,

మన్వీత

అధికార వికేంద్రీకరణతోనే విద్యార్థులకు ఉపాధి అవకాశాలు

- విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి చంద్రశేఖర్ యాదవ్

అనంతపురం సిటీ, డిసెంబర్ 27 ప్రభాతవార్త

అధికార వికేంద్రీకరణ ద్వారానే విద్యార్థులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెంపొందుతాయని వైఎస్ఆర్ విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి చంద్రశేఖర్ యాదవ్, పేర్కొన్నారు. నగరంలోని లలిత కళాపరిషత్‌లో నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమా న సమగ్రాభివృద్ధి సదస్సుకు వందల మంది విద్యార్థులో కలిసి వెళ్లి ఆయన సంఘీభావం ప్రకటించారు. టవర్‌క్లాక్ వద్ద నుంచి లలిత కళాపరిషత్ వరకు విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ యాధవ్ మాట్లాడుతూ.. అధికార వికేంద్రీకరణ ద్వారా పరిశ్రమలు ప్రభుత్వ కార్యాలయాలు అన్ని ప్రాంతాలకు అందుబాటులోకి వస్తాయన్నారు. వీటితో పాటు విద్యా సంస్థలు అత్యధికంగా ఏర్పడే పరిస్థితి ఉంటుందన్నారు. తద్వారా విద్యార్థులకు యువతకు ఉద్యోగ అవ కాశాలు రూపొందే అవకాశం ఉ ందని పేర్కొన్నారు. కార్యక్రమంలో విద్యార్థి సంఘం నేతలు సాయి తదిత రులు పాల్గొనారు.

ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థి సంఘం నేత

ఉద్యాన పంటలతో అదిక దిగుబడులు సాదించవచ్చ జిల్లా ఉద్యాన అదికారి రఘునాథ్‌రెడ్డి

బుక్కరాయసముద్రం, డిశంబర్ 27 ప్రభాతవార్త

ఉద్యాన పంటలతో అదిక దిగుబడులు సాదించవచ్చనని జిల్లా ఉద్యాన శాఖ అదికారి రఘునాథ్‌రెడ్డి అన్నారు. బుద వారం బుక్కరాయ సముద్రం మండల పరిదిలోని రోటరీపురం, జంతలూరు, కొట్టాలపల్లి, గ్రా మాల్లో సమగ్ర ఉద్యాన అభి వృద్ధి పథకం కింద మొదటి సంవ త్సరం రాయితీ కోసం నమోదు చేసుకున్న దానిమ్మ, అరటి,పందిరి ద్వారా సాగుచేస్తున్న ద్రాక్ష తోటలను ఉద్యాన అదికారి రఘునాథ్‌రెడ్డి తోపాటు ఉద్యాన సహాయ సంచాలకులు బివి నరసింహారావు పరిశీలించారు.అనంతరం వారు రైతులతో మాట్లడుతూ దానిమ్మ,అరటి,పంటల్లో ప్రస్తుతం తీసుకోవలసిన సస్యరక్షణ చర్యలు సాగుయెక్క విధానాలను రైతులకు అవగాహన కల్పించారు.ఉద్యాన పంటల సాగు విదానంగురించి వివరించడం జరిగిందన్నారు.ఈ కార్యక్ర మంలో వారితోపాటు బుక్కరాయసముద్రం మండల ఉద్యాన అదికారి యం.శైలజ, రైతుభరక్షసా కేంద్రం అదికారులు నేత్ర,జగన్ తో పాటు రైతులు తదితిరులు పాల్గొన్నారు.

ఉద్యాన పంట పొలాలను పరిశీలిస్తున్న జిల్లా ఉద్యాన అదికారులు

మాజీ సైనికుని మృతిపట్ల సంతాపం

మాజీ సైనికునికి నివాళులు అర్పిస్తున్న సంక్షేమ అధికారి, మాజీ సైనికులు

అనంతపురం సిటీ, డిసెంబర్ 27 ప్రభాతవార్త

మాజీ సైనికుడు వెంకటరమణ మృతిపట్ల జిల్లా సైనిక సంక్షేమ శాఖ అధికారి శ్రీనివాసులు, మాజీ సైనికుల సంఘం అధ్యక్షులు షేకన్న, రంగారెడ్డిలు సంతాపం వ్యక్తం చేశారు. మాజీ సైనికుడు వెంకటరమణ అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన మృతి విషయం తెలుసుకున్న మాజీ సైనికులు వారి నివాసానికి వెళ్లి మృతదేహంపై జాతీయ జెండాను ఉంచి నివాళులు అర్పించారు. 20 సంవత్సరాలపాటు భారత సైన్యంలో వెంకటరమణ సేవలు అందించి పాకిస్తాన్-చైనాయుద్దాలలో కూడా పాల్గొన్నారన్నారు. ఆయన మృతి దేశానికి తీరని లోటు అన్నారు. కార్యక్రమంలో మాజీ సైనిక సంఘం నేతలు జగన్‌మోహన్‌నాయుడు, అబ్దుల్ ఖాదర్, రఘునాథరెడ్డి, రమణ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని మహిళ మృతి

శింగనమల, డిసెంబర్ 27 ప్రభాతవార్త

మండల పరిధిలోని పోతురాజు కాలువ గ్రామం వద్ద రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని మహిళ మృతి చెందినట్లు శింగనమల ఎస్సై విజయభాస్కర్ తెలిపారు. బుధవారం ఆయన పత్రికా ప్రకటన విడుదల చేస్తూ సోమవారం రాత్రి సమయంలో తాడిపత్రి నుంచి అనంతపురం హైవే పోతురాజు కాలువ గ్రామం వద్ద పేరు, ఊరు తెలి యని మహిళ 40 నుంచి 45 సంవత్సరాల గుర్తు తెలి యని మహిళను గుర్తు తెలియని వాహనం ఢీ కొంది. సదరు మహిళను వెంటనే స్థానికులు అనంతపురం జిల్లా ప్రభుత్వాసు పత్రికి తరలించడంతో అక్కడ చికిత్స పొందుతూ మంగళవారం సాయంత్రం మర ణిం చారని, ఆమె కోసం ఇంత వరకు ఎవరూ రాలేదని ఎస్సై తెలియ జేశారు. ఎవరికైనా ఆచూకీ తెలిసిన వెంటనే మమ్మల్ని సంప్రదించాలని ఎస్సై విజయ భాస్కర్ నెంబర్ 9346010588 నెంబర్‌కు కాల్ చేసి వివరాలను తెలుసుకోగలరు.

గుర్తు తెలియని మహిళ మృతదేహం

అండగా ఉంటాం.. ఆదుకుంటాం..

- మృతుని కుటుంబానికి వైసీపీ నేత పెమ్మక రూ.10 వేల ఆర్థిక సహాయం

పామిడి, డిసెంబర్ 27 ప్రభాతవార్త

మండల పరిదిలోని ఎద్దులపల్లి కాలువలో ప్రమాదవశాత్తు పడి మృతి చెందిన పట్టణంలోని బెస్త వీధికి చెందిన రామాంజనే యులు కుటుంబ సభ్యులను బుధవారం రాత్రి వైసీపీ నేత, గుత్తి మార్కెట్‌యార్డ్ మాజీ చైర్మెన్ పెమ్మక చెన్నకేశవరెడ్డి పరామర్శించారు. రామాంజనేయులు మృతి బాధాకరం అని గుంతకల్లు ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి విచారం వ్యక్తం చేశారని ఆయన ఆదేశాల మేరకు రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఆందోళన చెందవద్దని ధైర్యంగా ఉండాలని సూచిస్తూ అండగా ఉంటామని వారికి పెమ్మక చెన్నకేశవరెడ్డి భరోసా ఇచ్చారు.

ఆర్థిక సహాయం అందజేస్తున్న వైసీపీ నేత పెమ్మక

కొనసాగుతున్న సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె

మోకాళ్లపై నిలబడి మానవహారం చేస్తున్న నాయకులు, ఉద్యోగులు

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 27 ప్రభాతవార్త

సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలు పరిష్కారం కోసం ఎస్ఎస్ఏ జెఎసి జిల్లా చైర్మన్ కె.విజయ్ అధ్యక్షతన జిల్లా కలెక్టర్ వద్ద చేపడుతున్న సమ్మె బుధవారం ఎనిమిదవ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఉద్యోగులు ఒంటి కాలు మీద నిలబడి మానవహారంగా నిర్వహించారు. పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. జిల్లా వ్యాప్తంగా కెజిబివి ఉద్యోగులు, ఎంఆర్సీ సిబ్బంది, ఎంఈఓ కార్యాలయాలు మూసివేసి సమ్మెకు హాజరయ్యారు. ఈ సమ్మెకు ఎమ్మెల్సీ డాక్టర్ గేయానంద్, పలువురు నాయకులు మద్దతు తెలిపారు. సమగ్ర శిక్ష ఉద్యోగులు డేటా ఏంట్రీ ఆపరేటర్లు, ఎంఐ కోఆర్డినేటర్లు, మండల అకౌంటెంట్లు, సిఆర్‌పిలు, మెసెంజర్లు, పార్ట్ టైం ఇన్స్‌పెక్టర్లు ఐఈఆర్‌టిలు, సైట్ ఇంజినీర్లు, డిపిఓ సిబ్బంది కెజిబివి ఉద్యోగులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సిఆర్‌పి నాయకులు వెంకట రాముడు, బ్రహ్మ, డేటా ఎంట్రీ ఆపరేటర్ ఆపరేటర్లు శిరీష్, ఓబులేసు, దాదా, మండల్ లెవెల్ అకౌంటెంట్లు నాగరాజు, మంజరి, ఎంఐఎస్ కోఆర్డినేటర్లు సునీత, చందన, మెసెంజర్‌లు రాజశేఖర్, ఆంజినేయులు, డిపిఓ సిబ్బంది మన్సూర్ మణి, లావణ్య, సైట్ ఇంజినీర్స్, మంజునాథ్,సాయి నీలేస్, కెజిబివి సిబ్బంది అరుణ, సునీత, నాగరత్న, పిటిఐలు బాబు, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఐ ఉద్యోగానికి ఎంపిక అయిన వెంకటలక్ష్మిభాయ్‌కి సన్మానం

ఎస్ఐ ఉద్యోగానికి ఎంపికైన వెంకటలక్ష్మిభాయ్‌ని సన్మానిస్తున్న తహశీల్దారు తదితరులు

శింగనమల, డిసెంబర్ 27 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని జడ్పిహెచ్ఎస్ ఆవరణంలో బంజారా గిరిజన సమాఖ్య ఆంధ్రప్రదేశ్‌రాష్ట్ర అధ్యక్షుడు రమవత్ సురేష్‌నాయక్ ఆధ్వర్యంలో ఇటీవల ఎస్ఐ ఉద్యోగానికి ఎంపిక అయిన నాగుల గుడ్డం తండాకు చెందిన వెంకటలక్ష్మిభాయ్ సన్మాన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న తహశీల్దారు ఈశ్వరమ్మ, ఎంఈఓ శివప్రసాద్, హెడ్ మాస్టర్ సుజాత, జూనియర్ కాలేజీ ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ సుదర్శన్, బిజిఎస్ సీనియర్ నాయకులు ఎస్కె సుబ్రహ్మణ్యం నాయక్, సీనియర్ నాయకులు మూడ్ అనుదియ నాయక్, శింగనమల వైఎస్ఆర్‌సిపి మండల కన్వీనర్ పట్నం నగేష్, బిజిఎస్ యువ నాయకులు గడ్డం వెంకటేష్ నాయక్, సీనియర్ నాయకులు గడ్డం తిరుపాల్‌నాయక్, విద్యార్థుల ఆధ్వర్యంలో ఆమెతో కేక్ కట్ చేయించి, శాలువాతో సత్కరించడం జరిగింది.

డీలర్ల కాటాలకు ముద్రలు

ఓబుళదేవరచెరువు, డిసెంబర్ 27, ప్రభాతవార్త : ప్రజా పంపిణీ వ్యవస్థ పరిధిలోని చౌకధాన్యపు కేంద్రాలు, ఎండీయు వాహనాలల్లో ప్రజలకు రేషన్‌ను పంపిణీ చేస్తున్న కాటాలకు ముద్రలు తప్పనిసరిగా వేయించుకోవాలని లీగల్ మెట్రాలజీ ఇన్‌స్పెక్టర్ మహమ్మద్ గౌస్ డీలర్లను ఆదేశించారు. బుధవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో లీగల్ మెట్రాలజీ శాఖ ఆధ్వర్యంలో కాటాలకు ముద్రలు వేశారు. ఈ సందర్భంగా లీగల్ మెట్రాలజీ ఇన్‌స్పెక్టర్ మాట్లాడుతూ... ప్రతి ఒక్క వ్యాపార్తుడు తప్పనిసరిగా ఎలక్ట్రానిక్ కాటాలు, కొలతలు వేసే పరికరాలకు తప్పనిసరిగా వేయించుకోవాలన్నారు. ముద్రలు వేయించని వారు పట్టుబడితే గరిష్టంగా రూ 25 వేలు జరిమానా విదిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డీలర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు రంగారెడ్డి, డీలర్లు శింగనమల బాబు, చిదంబర్‌రెడ్డి, అంత్రాల రమేష్, నంజిరెడ్డి, బీమ్లానాయక్, శ్రీనివాసులు, రామాంజినేయులు, చంద్రశే ఖర్‌రెడ్డి, క్రిష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాటాలను పరిశీలిస్తున్న ఇన్‌స్పెక్టర్

ఎంజి రెడ్డి పుట్టినరోజు సందర్భంగా పేద ప్రజలకు సహాయం

ఎంజిరెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఆసుపత్రికి సిబ్బందికి దుస్తులు పంపిణీ

తనకల్లు, డిసెంబర్ 27, ప్రభాతవార్త:

మండల పరిధిలోని పేద ప్రజలకు నిత్యం ఏదో ఒక రూపంలో సహాయాలు చేస్తూ ఉండే యంజి రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా కొన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా కదిరి పట్టణంలో మాధవ గురుకులం నందు పిల్లలకు భోజనం, కేక్, బిస్కెట్స్ పంపిణీ, కదిరి రైల్వే స్టేషన్, తనకల్లు రైల్వే స్టేషన్ ఉండే అభాగ్యులకు దుప్పట్లు, స్వెటర్లు పంపిణీ, తనకల్లు పంఛాయతీ, బాల సముద్రం పంఛాయతీ కార్మికులకు స్వెట్టర్స్ పంపిణీ, బాల సముద్రం గ్రామం సిబిఎన్ కాలనీ వాసులకు, చర్చ్ వద్దన గుడిసెల్లో నివసించే పేదలకు దుప్పట్లు పంపిణీ, తనకల్లు ప్రభుత్వ ఆసుపత్రి నందు పని చేసే మహిళలకు, సెక్యూరిటీలకు స్వెట్టర్స్ పంపిణీ, అక్కడున్న పేషెంట్స్‌కు బ్రెడ్, బిస్కెట్స్ పంపిణీ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వినోద్, సమర, రామ్‌దేశాయ్, సోము,ముబారక్, ప్రతాప్, కిషోర్, అమర్ కార్మికేయ, తదితరులు పాల్గొన్నారు.

ప్యూహం సినిమాను అడ్డుకుంటాం...

- మండల తెలుగుయువత అధ్యక్షుడు కావాడి ప్రవీణ్‌కుమార్

తనకల్లు, డిసెంబర్ 27, ప్రభాతవార్త:

ప్రతిపక్షాల పార్టీ నాయకులకు కించపరిచే విధంగా తీసి న ప్యూహం సినిమాను అడ్డుకుంటామని తనకల్లు మం డల తెలుగు యువత అధ్యక్షులు తెలిపారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిపక్ష పార్టీ నాయ కులను కించపరిచే విధంగా ముఖ్యంగా తెలుగుదేశం పార్టీ ని విమర్శిస్తూ కించపరిచే విధంగా సినీ నిర్మాత రాంగోపాల్ వర్మ సినిమా తీస్తున్నాడని వీటిని ఆపకపోతే భవిష్య త్తులో ఇలాంటి సినిమాలు తీసిన రాంగోపాల్ వర్గ తగిన మూల్యం చెల్లించక తప్పదని, ప్యూహం సినిమాలో చంద్ర బాబు నాయుడుని మరియు టిడిపి నాయకులు, జనసేన పార్టీ నాయకులు పవన్‌కళ్యాణ్‌ను అసభ్యకరంగా ట్విట్టర్లో షేక్ చేయడం రామ్‌గోపాల్‌వర్మకు తగదని, ఒకరి మనోభావాలను కించపరిచే విధంగా చేస్తే భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు ఎదుర్కొవాల్సి వస్తుందని హెచ్చరించారు.

కావడి ప్రవీణ్‌కుమార్

అయోధ్య అక్షింతలు గ్రామ పంఛాయతీలకి పంపిణీ

గ్రామాలకు అయోధ్య అక్షింతలు పంపిణీ చేస్తున్న సేవా భారతి సభ్యులు

నల్లచెరువు, డిసెంబర్ 27, ప్రభాతవార్త:

మండలంలోని సేవా భారతి ఆధ్వర్యంలో మండల సేవా భారతి అధ్యక్షులు సూర్యనారాయణ ఆధ్వర్యంలో ఈనెల 1 నుండి 10వ తీది వరకు అన్ని గ్రామాలకు అయోధ్య నుండి వచ్చిన అక్షింతలను గ్రామాలకు పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. జనవరి 22వ తేది అయోధ్య నందు నూతనంగా నిర్మించబడిన దేవస్థానమును ప్రాణప్రతిష్ఠ జరుగుతుందన్నారు. అందుమూలంగా మండలంలో ఇంటింటా 5 దీపాలు పెట్టాలని, అన్ని గ్రామాలలోని దేవాలయాలలో పూజలు నిర్వహించాని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమాన్ని సేవా భారతి సభ్యులు , గ్రామ ప్రజలు భక్తిశ్రద్ధలతో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

నేడు ఎమ్మెల్యే చేతుల మీదుగా నూతన సచివాలయ ప్రారంభోత్సవం

నల్లచెరువు, డిసెంబర్ 27, ప్రభాతవార్త:

మండలంలో నూతనంగా నిర్మించిన సచివాలయం-1 ప్రారంభోత్సవానికి నేడు గురువారం కదిరి ఎమ్మెల్యే పివి సిద్దారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఆయన చేతుల మీదుగా ప్రారంభోత్సవం నిర్వహించడం జరుగుతుందని సర్పంచ్ పంఛరత్నమ్మ బుధవారం పత్రికా ప్రకటన విడుదల చేయడం జరిగింది. కావున ఎంపిపిలు, జెడ్పిటిసిలు, వైస్ ఎంపిపిలు, జెడ్పిటిసిలు, ఎంపిటిసిలు, కోఆప్షన్ సభ్యులు, సర్పంచ్‌లు, మండల కన్వీనర్లు, జెసిఎస్ మండల ఇన్‌చార్జ్‌లు, వివిధ శాఖల చైర్మెన్‌ల, డైరెక్టర్‌లు, మాజీ ప్రజాప్రతినిధులు, సోషల్‌మీడియా సోదరులు, పోలింగ్ బూత్ మేనేజర్‌లు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, కన్వీనర్లు, వైసిపి నాయకులు, కార్యకర్తలు ఈ ప్రారంభోత్సవానికి పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సర్పంచ్ పంఛరత్నమ్మ పిలుపునిచ్చారు.

పంఛరత్నమ్మ

వృధాగా పోతున్న త్రాగునీరు...

నంబులపూలకుంట, డిసెంబర్ 27, ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని గ్రామసచివాలయం దగ్గర వారం రోజుల నుండి త్రాగునీటి పైప్‌లైన్ పగిపోవడం త్రాగునీరు వృధా పోతోంది. సంబంధిత అధికారులు త్వరితగతిన పట్టించుకోకపోతే వచ్చే వేసవిలోఓ త్రాగునీరు ఎద్దడి ఏర్పడతుందని గ్రామ ప్రజలు వాపోతున్నారు. ఇకనైన సబంధిత అధికారులు చర్యలు తీసుకొని పైప్‌లైన్ మరమ్మత్తులు చేసి సమస్యను పరిష్కరించాలని గ్రామ ప్రజలు కోరారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన పల్లె

ఓబుళదేవరచెరువు, డిసెంబర్ 27, ప్రభాతవార్త : పుట్టపర్తి నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించి తాను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. మండల పరిదిలోని మిట్టపల్లిలో టిడిపి సీనియర్ కార్యకర్త నరసింహులు మృతి చెంద డంతో బుధవారం పల్లె బాధిత కుటంబాన్ని పరామర్శించి అండగా ఉంటానన్నారు. తెలుగుదేశం పార్టీ, తాను అనునిత్యం అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. మృతుని భార్యకు కొంత మేర ఆర్థిక సాయం అందచేశారు. పల్లె వెంట కన్వీనర్ జయచంద్ర, సుధాకర, సాంబశివారెడ్డి తదితరులు ఉన్నారు.

ఆర్థిక సాయం అందచేస్తున్న పల్లె

కార్యకర్త కుటుంబానికి కొండంత అండగా

-కుమారున్ని చదివించే బాధ్యత తీసుకున్న కొత్తకోట సోమశేఖర్‌రెడ్డి

ఓబుళదేవరచెరువు, డిసెంబర్ 27, ప్రభాతవార్త : అన్ని దానాల్లోకెళ్లా విద్యాదానం మహాధానం అన్న నానుడిని నిజం చేస్తూ గుండెపోటుతో మృతి చెందిన కార్యకర్త కుమారుని ఆలనాపాలనతో పాటు చదివించే బాధ్యతను తన భుజస్కందాలపై వేసుకుని తన ఉదారత చాటుకున్నారు వైఎస్సార్‌సీపి సిఈసీ సభ్యులు, పుట్టపర్తి నియోజకవర్గ మాజీ సమన్వయకర్త కొత్తకోట సోమశేఖర్‌రెడ్డి. ఆరునెలల క్రితం మండలంలోని గాజుకుంటపల్లికి చెందిన రైతు గొల్లపల్లి భాస్కర్‌రెడ్డి గుండెపోటుతో మృతి చెందిన విషయం పాఠకులకు తెలిసిందే. అయితే కుటుంబం పెద్ద దిక్కును కోల్పోవడంతో కుటుంబ పోషణ, కుమారున్ని చదివించేందుకు కష్టతరంగా మారింది ఆ ఇల్లాలికి. విషయం తెలుసుకున్న కొత్తకోట సోమశేఖర్‌రెడ్డి, తనయుడు చక్రధర్‌రెడ్డిలు ఆ ఇల్లాలు పడుతున్న కష్టాన్ని చూసి చలించిపోయి భాస్కర్‌రెడ్డి కుమారుడు జశ్వంత్‌ను చదివించేందుకు ముందుకు వచ్చారు. జశ్వంత్ విద్యాభ్యాసం పూర్తిఅయ్యేంత వరకూ తాము చదివిస్తామని ఆ కుటుంబానికి కొండంత భరోసా ఇచ్చారు. జశ్వంత్‌ను చదివించే బాధ్యతలు చేపట్టిన కొత్తకోట సోమశేఖర్‌రెడ్డి తనయుడు చక్రధర్‌రెడ్డిని గ్రామస్తులు అభినందనలు తెలియచేశారు.

విద్యార్థి జశ్వంత్‌తో సోమశేఖర్‌రెడ్డి

జాబ్ కార్డు కలిగి ఉన్న ప్రతి ఒక్కరికి పని కల్పించాలి

ఓబుళదేవరచెరువు, డిసెంబర్ 27, ప్రభాతవార్త : జాబ్ కార్డు కలిగిన ప్రతి ఒక్క రికి పని కల్పించాలని ఏపిడీ శ్రీనివాసరెడ్డి ఉపాది హామీ పథకం సిబ్బందిని ఆదేశించారు. బుధవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఉపాధి సిబ్బందితో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపిడి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ... ప్రతి పంచాయితీలో ప్రతి రోజూ రెండు వందల మందికి ఖచ్చితంగా ఉపాధి పని కల్పించాలన్నారు. జాబ్ కార్డు ఉన్న హౌసింగ్ నిర్మాణ లబ్ధిదారులకు 90 రోజుల మస్టర్ వేసి రూ 24609 రూపాయలు త్వరితగతిన చెల్లించేందుకు చర్యలు చేప ట్టాలన్నారు. అంతకు ముందు తిప్పేపల్లి పంచాయితీలో చేపడుతున్న ఉపాధి పనులను పరిశీలించి కూలీలతో ముచ్చటించారు. ఏపిడీ వెంట ఏపిఓ సోమశేఖర్‌రెడ్డి, ఈసీ ఆంజనేయులు, టిఏలు రాజారెడ్డి, చంద్రారెడ్డి, రాజేంద్ర, నాగమునితో పాటు క్షేత్ర సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధి పనులను పరిశీలిస్తున్న ఏపీడి

ఆలూరుకోనలో ధనుర్మాసంపూజలు

తాడిపత్రిరూరల్, డిసెంబర్ 27 ప్రభాతవార్త

మండలంలోని ఆలూరుకోనలో వెలసిన శ్రీదేవి, భూదేవి సమేతుడైన శ్రీరంగనాథ స్వామికి బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ధనుర్మాసం పురస్కరించుకుని ఉదయం స్వామివారికి అర్చకులు అభిషే కాలు, అర్చనలు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా కోనలో వెలసిన శ్రీఆంజనేయ స్వామి, శ్రీషిరిడి సాయిబాబా ఆలయాల్లో స్వామివారికి ప్రత్యేక పూజలు జరిపారు. భక్తులు తరలివచ్చి జలపాతాల్లో స్నానాలు చేసి స్వామివారిని భక్తిశ్రద్ధలతో పూజించారు. అనంతరం హాజరైన భక్తులు నిత్య అన్నదాన సత్రంలో భోజనాలు చేశారు. ఈ కార్ యక్రమంలో ఆలయ చైర్మన్ ఆలూరు రామచంద్రారెడ్డి, ఆలయ సిబ్బంది ఆదినారాయణరెడ్డి, కాశీం పాల్గొన్నారు.

04ATP27_04ATP27.qxd 27-12-2023 PM 10:54 Page 1

ప్రభుత్వ సంక్షేమ పథకలను ప్రజలకు వివరించండి

- ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి

పుట్టపర్తిరూరల్, డిసెంబర్ 27, ప్రభాతవార్త

ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళి వారికి వివరించాలని పుట్టపర్తి శాసన సభ్యులు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి పేర్కొన్నా రు. బుధవారం వైసిపి కార్యాలయంలో ఆపార్టీ నాయకులు, కార్యకర్తలతో ఆయన ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ, ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి దేశంలో ఎక్కడా లేని విధంగా అనేక సంక్షేమ పథకాలను అమలుపరుస్తున్నారని, గత నాలుగున్నర సంవత్సరాలుగా ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాల ను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్ళాలన్నారు. 2024లో గెలుపే ధ్యేయంగా ప్రతి కార్య కర్త,నాయకుడు అనుబంధ విభాగాల నాయకులు కష్టపడి పని చేయాలన్నారు. ఇచ్చిన హామీలను 99 శాతం పూర్తి చేయడం జరిగిందని, వార్డు స్థాయి నుండి గ్రామ సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, సింగిల్ విండో ప్రెసిడెంట్‌లు, సచివాలయ కన్వీనర్లు, గ్రామ కమిటీల అధ్యక్షులు, అనుబంద విభాగాల అధ్యక్షులు, కార్యకర్తలు, నాయకులు కష్టపడి గెలుపే లక్ష్యంగా విభేదాలు మరచి పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆరు మండలా కన్నీ వర్లు, పుడా ఛైర్‌పర్సన్ లక్ష్మినరసమ్మ, మున్సిపల్ ఛైర్మణ్ తుంగా ఓబుళ పతి, వైస్ ఛైర్మన్ తిప్పన్న, లక్ష్మినారాయణ రెడ్డి, గంగా ధర్, ఎంపిపి రహనారెడ్డి, వైసి పి రాష్ట్ర మహిళా కార్యదర్శి సాయిలీల, కౌన్సిలర్లు చెరువు భాస్కర్ రెడ్డి, సూర్యగౌడ్, ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి

అట్టహాసంగా సిపిఐ స్థూపం ఆవిష్కరణ..

- నవయుగ కాలనీలో రెపరెపలాడిన ఎర్రజెండా - జిల్లా కార్యదర్శి జాఫర్

అనంతపురం, డిసెంబర్ 27 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురంరూరల్ ఎ.నారాయణపురంగ్రామ పంచాయితీ పరిధిలోని నవ యుగ కాలనీలో భారత కమ్యునిస్టు పార్టీ స్థూపాన్ని ఆ పార్టీ శ్రేణులు మంగళ వారం ఘనంగా ఆవిష్కరించారు. కాలనీ కార్యదర్శి రాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా కార్యదర్శి జాఫర్, నగర కార్యదర్శి శ్రీరాములు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సిపిఐ 99వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జాఫర్ స్థూపం ఆవిష్కరణ చేసిన అనంతరం పార్టీ జెండాను నగర కార్యదర్శి శ్రీరాములు ఎగువ వేశారు. కేక్‌కట్ చేసి ఒకరినొకరు తినిపి ంచుకున్నారు. కాలనీ వాసులు బాణా సంచా కల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ నేపథ్యంలో ఇతర పార్టీల నుంచి 20 మంది నాయకులు సిపిఐ తీర్థం పుచ్చుకున్నారు. జాఫర్ సహా అనుబంధ సంఘాల నాయకులు వారికి ఎర్ర కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా జాఫర్ మాట్లాడుతూ.. కమ్యునిస్టు యోధుల ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. కుల వివక్షత, అణగారిన వర్గాల అణచివేతకు పాల్పడు తున్న బిజెపి, ఆర్ఎస్ఎస్ తదితర మతోన్మాద శక్తులపై పెద్ద ఎత్తున దండ యాత్ర చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నా రు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సంతోష్ కుమార్, నగర సహాయ కార్యదర్శి అల్లిపిర, నాయకులు ఈశ్వరయ్య, చాంద్‌బాషా, బంగా రు బాషా, రామయ య, జిలాన్, నాగప్ప, రజాక్, కుర్షిద్, జానకీ, వసంత్‌బాబు, శ్రీనివాసులు తది తరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిపిఐ నాయకులు

జెండాను ఆవిష్కరిస్తున్న నాయకులు

అధికార వికేంద్రీకరణతోనే రాష్ట్ర సమాన, సమగ్రాభివృద్ధి సాధ్యం

- రాష్ట్రస్థాయి సదస్సులో వక్తలు

అనంతపురం సిటీ, డిసెంబర్ 27 ప్రభాతవార్త

రాష్ట్రంలో అధికార వికేంద్రీకరణతోనే రాష్ట్ర సమాన, సమగ్రాభివృద్ధి సాధ్యమవుతుందని పలువురు వక్తలు అభిప్రాయ పడ్డారు. నగరంలోని లలిత కళాపరిషత్‌లో అభివృద్ధి వికేంద్రీకరణ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు కెవి.రమణ అధ్యక్షతన ఆంధ్రప్రదేశ్‌రాష్ట్ర సమాన, సమగ్రాభివృద్ధి రాష్ట్రస్థాయి సదస్సును నిర్వహించారు. కార్యక్రమంలో అనంతపురం ఎంపి తలారి రంగయ్య , మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి, రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరతరామిరెడ్డి, తారక రామారెడ్డి, ఏడిసిసి బ్యాంకు చైర్మన్ లిఖిత, డిప్యూటీ మేయర్లు కొగటం విజయభాస్కర్‌రెడ్డి, రాష్ట్ర ఉర్దు అకాడమి చైర్మన్ నదీమ్ అహ్మద్, రాష్ట్ర రజకాభివృద్ధి సంస్థ చైర్మన్ మీసాల రంగన్న , విద్యార్థి సంఘం నాయకులు చంద్రశేఖర్ యాదవ్, ఏవిఎస్ఎస్ కోశాధికారి ఏపి కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ.. అమరావతి రాజధానిగా ఉండటం వల్ల ఒక ప్రాంతమే అభివృద్ధి చెందే అవకాశం ఉందన్నారు. గతంలో అధికారమంతా ఒకే చోటే కేంద్రీకృతం కావడం వల్ల రాష్ట్ర విభజన ఏర్పడి ఆంధ్రప్రదేశ్ తీవ్రంగా నష్టపోయే పరిస్థితి వచ్చిందన్నారు. రానున్న రోజుల్లో అలాంటి పరిస్థితులు ఉత్పన్నం కాకుండా మూడు ప్రాంతాల్లో అభివృద్ధి వికేంద్రీకరణ సమానంగా కొనసాగించాలన్నారు. అత్యంత వెనుకబడిన రాయలసీమ ఉత్తరాంధ్ర ప్రాంతాలకు అధికార వికేంద్రీకరణలో ప్రాధాన్యత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈసందర్భంధగా పలు తీర్మాణాలను ఆమోదించారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపి తలారి రంగయ్య

ఓట్లు పేరుతో ఓటిపి దొంగలు వస్తున్నారు జాగ్రత్త..

- వైఎస్ఆర్‌సిపి మండల ప్రధాన కార్యదర్శి తోపుదుర్తి రామాంజినేయులు

కూడేరు, డిసెంబర్ 27 ప్రభాతవార్త

స్థానిక మండల కేంద్రంలోనూ మండల వ్యాప్తంగా ఓటర్ లిస్టు మీ పేర్లు ఉన్నాయా లేదా అంటూ ఓటర్ల మభ్య పెడుతూ వారి నుంచి ఆధార్ కార్డులు బ్యాంక్ అకౌంట్లు ఫోన్ నెంబర్ సేకరించి మీ సెల్లుకు ఓటిపి వస్తుంది చెప్పండి అంటూ కూడేరు మండల వ్యాప్తంగా ఒక ప్రతిపక్ష పార్టీ నాయకులు రాత్రి సమయంలో ప్రతి ఇంటి ఓటర్లను కలుస్తూ మీకు ఓటిపి నెంబం వస్తుంది అంటూ ఓటర్లను ఇబ్బందులు పెడుతున్నారు. అన్నట్లు మా పార్టీ నాయకులకు దృష్టికి వచ్చినట్లు ఆయన విలేకరులకు తెలియజేశారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. మండలంలోనే కాక నియోజకవర్గం రాష్ట్ర వ్యాయ ప్తంగా ఓటిపి దొంగలు ఎక్కువగా రాత్రి సమ యంలో తిరుగుతున్నారని తెలిపారు.

ప్రజా స్వామ్య వ్యవస్థలో ఓటు అడిగే హక్కు అన్ని రాజకీయ పార్టీలకు ఉంటుందని, కానీ తెలుగుదేశం పార్టీ వారు గడపగడపకు తిరుగుతూ ఓటర్ నుంచి ఓటిపిలు చెప్పమని డిమాండ్ చేయడం ఎంత వర కు సబబని ఆయన తెదేపా నాయకులను సూటిగా ప్రశ్నించారు. దేశ వ్యా ప్తంగా సైబర్ నేరాలు పెరుగుతున్న నేటి రోజులలో టిడిపి వారు ఓటిపి వ్యవహారాన్ని తెరమీదకు తెచ్చింది అన్నారు. ఓటిపి చెబితే తమ తెలుగు దేశంపార్టీ ప్రభుత్వం వచ్చిన తర్వాత మీకు లబ్ది చేకూరు తుందంటూ ప్రజలను పెద్ద మోసం చేసేందుకు ప్రయత్నిస్తున్నాం"ని మండి పడ్డారు. వన్ టైం పాస్టర్డ్, ఓటిపి చెప్పడం వల్ల కొన్ని పరిస్థితుల్లో ప్రజల ఓట్లు గల్లత్తయ్యే ప్రమాదం కూడా ఉంటుందని, వారి మొబైల్స్‌లో ఉన్న వ్యక్తిగత సమాచా రాన్ని దొంగలి ంచే ప్రమాదం ఉందని, ఇప్పటికే మండల వ్యాప్తంగా స్థానిక మండల కేంద్రంలోనూ అన్ని గ్రామాలలోనూ వైఎస్ఆర్ సిపి నాయకులు, కార్యకర్తలు నుంచి సమాచారం అందుతున్నదని ఇలాగే ఓటర్లను ఓటిపి పేరుతో తేదేపా నాయకులు పర్యటిస్తే అలాంటి వారిపై పోలీసులకు కంప్లైంట్ చేయవలసి వస్తుందని ఇలాంటి పద్ధతులు మానుకోవాలని, అలాగే ఓటర్ లిస్టులు తొలగింపులు చేర్పులు మార్పులు అధికారులు విధులు నిర్వహి స్తుంటే, బిఎల్‌వోలుగాని మండల తహశీల్దారు కార్యాలయంలోని అధికారు లను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని, ఇందులో వైఎస ఆర్ సిపి నా యకులకు గానీ కార్యకర్తలకు గానీ తొలగింపులు చేర్పులు మార్పులు మా పార్టీ నాయకులకు అలాంటి అవసరం లేదని, జినై నగా ఉంటే అధికారులను ప్రశ్నించడం ఏవైనా లోటుపాటులో ఉంటే సరిదిద్దు కునేలా అధికారులతో సమన్వయంతో పని చేసుకోవాలని అంతేకానీ ఓటర్ల పేరుతో ఓటిపిలంటూ, ఓటర్ల లిస్టులో పేర్లు తొలగించాలంటూ, ఓటర్లను అధికారులను ఇలా ఇబ్బందులు పెట్టడం సరైన పద్ధతి కాదని తెలియజేశారు.

తోపుదుర్తి రామాంజినేయులు

స్వామియే శరణమయ్యప్ప

- తోపుదుర్తి గ్రామం ఎమ్మెల్యే నివాసంలో ఘనంగా అయ్యప్పస్వామి పడిపూజ

అనంతపురం, డిసెంబర్ 27 ప్రభాతవార్త బ్యూరో

స్వామివారికి ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే తోపు దుర్తిప్రకాష్‌రెడ్డి, వైఎస్ఆర్‌సిపి సీనియర్ నాయకులు తోపు దుర్తి ఆత్మారామిరెడ్డి, తోపుదుర్తి రాజశేఖర్‌రెడ్డి వారి కుటుంబ సభ్యులు రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ెండ్డి సొంత ఊరు ఆత్మకూరు మండలం తోపుదుర్తి గ్రామంలోని ఆయన నివాసంలో బుధవారం అయ్యప్పస్వామి పడిపూజ ఘనంగా నిర్వహించారు.

అయ్యప్ప స్వామి మాల ధరించిన వారు పెద్ద ఎత్తున పూజలు పాల్గొన్నారు. అయ్యప్పస్వామి పడిని ప్రత్యేకంగా వివిధ పూజలతో అలంకరిం చారు. ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, వైఎస్ఆర్‌సిపి కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకులు తోపుదుర్తి ఆత్మారామిరెడ్డి, తోపుదుర్తి రాజశేఖర్‌రెడ్డి, వారి కుటుంబ సభ్యులు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

అయ్యప్పస్వామి పడి పూజ కార్యక్రమంలో పాల్గొన్న తోపుదుర్తి కుటుంబ సభ్యుల దృశ్యాలు

మెగాస్టార్ చిరంజీవి సూపర్ హిట్ యాక్షన్ డ్రామా ఇంద్ర, 8 ఏళ్ల తర్వాత మళ్లీ మీ జీ సినిమాలో

అనంతపురం, డిసెంబర్ 27 ప్రభాతవార్త బ్యూరో

తెలుగు టెలివిజన్ ఇండస్ట్రీలో అత్యంత ఆదరణ గల ఛాలెంజ్ సినిమాలు, వారం వారం సరికొత్త సినిమాలతో తెలుగు ప్రేక్షకులను అలరిస్తున్న జీ సినిమాలు మెగా బ్లాక్ బస్టర్ మూవీ ఇంద్రతో ఈ ఏడాదిని ఘనంగా ముగించేందుకు సిద్ధమైంది. ఇంద్ర సినిమా విడుదలై ఘన విజయం సాధించి రెండు దశాబ్దాలు పూర్తయింది. మెగాస్టార్ చిరంజీవి, సోనాలీ బింద్రే జంటగా నటించిన యాక్షన్ ఎంటర్ టైనర్ ఇంద్ర డిసెంబర్ 30న సాయంత్రం 6 గంటలకు జీ సినిమాలో.. ఎనిమిదేళ్ల తర్వాత మరోసారి బుల్లితెర ప్రేక్షకులను అలరించేందుకు జీ సినిమాలు వేదికగా ఇంద్ర సినిమా ప్రసారం కానుంది. వైజయంతి మూవీ సమర్పణలో బి.గోపాల్ దర్శకత్వంలో రూపొందించిన యాక్షన్ ఫ్యాక్ట్ చిత్రం ఇంద్ర. ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద విడుదలై 20 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా మరోసారి మెగాస్టార్ చిరంజీవి, సోనాలి బింద్రే నడించిన ఈ సినిమా విజయాన్ని అభిమానులు గ ఉర్తు చేసుకుంటున్నారు. రాయలసీమలోని ఫ్యాక్షన్ కుటుంబానికి చెందిన టాక్సీ డ్రైవర్ శంకర్‌నారాయణ (చిరంజీవి పాత్ర) చుట్టూ తిరిగే ఈ చిత్రం సమాజంలో లోతుగా పాతుకుపోయిన శత్రుత్వాన్ని అంతం చేసేందుకు ఇంద్రసేనారెడ్డి చేసిన ప్రయత్నాన్ని చక్కగా చూపిస్తుంది. క్షమాగుణం, సయోధ్య, న్యాయం యొక్క ఇతివృత్తాలే ప్రధాన కథాంశంగా ఈ చిత్రం రూపొందింది. ఈ సినిమా మూడు నంది అవార్డులను గెలుచుకుంది. ఉత్తమ నటుడి విభాగంలో చిరంజీవి ప్రశంసలు అందుకున్నారు.

ఇంద్ర చిత్రంలోని ఓ దృశ్యం

మూడు రాజధానుల పేరిట మూడు ముక్కలాట

- ముఖ్యమంత్రికి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చిన అనంతపురం అర్బన్ టిడిపి శ్రేణులు

అనంతపురం అర్బన్, డిసెంబర్ 27 ప్రభాతవార్త

అనంతపురం అర్బన్ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ వైకుంఠం ప్రభాకర్‌చౌదరి ఆధ్వర్యంలో నగరంలో బుధవారం వైసీపీ చేపట్టిన మూడు రాజధానుల కార్యక్రమానికి నిరసనగా నగరంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద టిడిపి శ్రేణులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ నిరసన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ.. మూడు రాజధానులు నాటకాలు ఆడుతున్న ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డికి రానున్న ఎన్నికల్లో చరమగీతం పాడాలని పిలుపునిచ్చారు. మూడు రాజధానులు వద్దు అమరావతి ముద్దు అంటూ నినాదాలు చేసిన టిడిపి నాయకులు వైసిపి చేస్తున్న దుష్ట పన్నాగాలను ప్రజలకు వివరించాలన్నారు. ఐదు సంవత్సరాల నుంచి రాజధాని అక్కడ ఇక్కడ అంటూ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్న వైసీపీ నాయకులను వచ్చే ఎన్నికల్లో చిత్తుచిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి దేవళ్ల మురళీ, జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్, టిడిపి క్లస్టర్ ఇన్‌చార్జ్ లు తమ్మినేని నటేష్‌చౌదరి, మేకల గోపాల్ గౌడ్, గుర్రం నాగభూ షణం, లక్ష్మినరసింహులు, బెస్త షణ్ముఖ, పు ట్లూరు నారా యణస్వామి, వెంకటేష్, బోయ పాటి బాలప్ప, సైఫుద్దీన్, బొమి మ్మనేని శివ, గంగవరం అంజి, కొండ, మల్లికార్జున, పూల బాషా, దళవాయి వెంకటేష్, సరిపూటి శ్రీకాంత్, జూటూరు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

నిరసన వ్యక్తం చేస్తున్న టీడీపీ నాయకులు

జనవరి 6 నుంచి ఎఐటియుసి ఎపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ సమ్మె..

- డిసెంబర్ 27వ తేదిన తలపెట్టిన మున్సిపల్ కార్మికుల రాష్ట్ర వ్యాప్త సమ్మెను రాష్ట్ర ప్రభుత్వం చర్చలు ఉండడం వలన వాయిదా..

- ఎపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేష్‌గౌడ్

అనంతపురం, డిసెంబర్ 27 ప్రభాతవార్త బ్యూరో

మున్సిపల్ అవుట్‌సోర్సింగ్ కార్మికులకు కనీస వేతనం 26వేలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేసిన ఎపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేష్‌గౌడ్, మున్సిపల్ కార్మికులు చర్చల ద్వారా సమస్యలు పరిష్కరించాలని ఈ నెల ఎఐటియుసి జిల్లా కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా రాజేష్‌గౌడ్ మాట్లాడుతూ.. మున్సిపల్ అవుట్‌సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేసి జగన్‌మోహన్‌రెడ్డి మాట నిలబెట్టుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి నగర ప్రధాన కార్యదర్శి కృష్ణుడు, ఎపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు జి.చిరంజీవి, కోశాధికారి వేణుగోపాల్, జిల్లా సమితి సభ్యులు రామాంజినేయులు, ప్రసాద్, నాగరాజు, నారాయణస్వామి, వెంకటరాము తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేష్‌గౌడ్

జగన్ పాలనలో అర్భాటమే తప్ప అభివృద్ధి శూన్యం

- రాష్ట్ర ప్రజల భవిష్యత్తుకు చంద్రబాబు గ్యారెంటీ - అనుంపల్లి, ఖాధర్‌పేటలో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జితేంద్రగౌడ్

పామిడి, డిసెంబర్ 27 ప్రభాతవార్త

జగన్మోహన్‌రెడ్డి పాలనలో ఆర్భాటమే తప్ప అభివృద్ధి శూన్యంగా మారిందని గుంతకల్లు మాజీ ఎమ్మెలే య, తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ జితేంద్రగౌడ్ ధ్వజమెత్తారు. రాబోవు ఎన్నికల్లో టిడిపి గెలుపే లక్ష్యంగా అడుగులు వేస్తూ లక్ష్యానికి అనుగుణంగా కార్యక్ర మాలను నిర్వహిస్తున్న గుంతకల్లు మాజీ ఎమ్మెల్యే జితేంద్ర"గౌడ్ బుధవారం సాయంత్రం యువనేత ధర్మతేజ్‌గౌడ్, అనీల్‌గౌడ్, రామ్‌తే జ్‌గౌడ్‌తో కలిసి మండల పరిదిలోని అనుంపల్లి, ఖాధర్‌పేట గ్రామాల్లో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో పాల్గొని జగన్మో హన్‌రెడ్డి ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష్య విధానాలను ప్రజలకు వివరిస్తూ టిడిపిని గెలిపించి చంద్రబాబు నాయుడును మరోసారి ముఖ్యమంత్రిగా చేయాలని ప్రజలను అభ్యర్థించారు. ఈసందర్భంగా జితేంద్రగౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలోని 5 కోట్ల మంది ప్రజల భవిష్యత్తుకు చంద్రబాబు నాయుడు గ్యారెంటీ అన్నారు. మహిళలకు మహాశక్తి భరోసా కల్పిస్తోందని తెలిపారు. మహాశక్తి ద్వార 18 ఏళ్ళు నిండిన వారికి ఆడ బిడ్డ నిధి కింద రూ.1500, తల్లికి వందనం కింద ఇంటిలో విద్య నభ్యశిస్తున్న వారిలో ఒక్కొక్కరికీ రూ.15 వేలు, ధీపం పథకం కింద ప్రతి కుంటుం బానికి ఏడాదికి ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లను ఉచితంగా పంపిణీ చేయటం జరుగుతుందన్నారు. ఉచిత బస్సు ప్రయాణం పథకం కింద ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు టికెట్లు లేని ప్రయాణ సౌకర్యం, అన్నదాత పథకం కింద ప్రతి రైతుకు ఏడాదికి రూ.20 వేలు అందజేస్తారని తెలియ జేస్తూ యువగళం పేరుతో నిరుద్యోగ యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తూ ప్రతి నిరుద్యోగికి నెలకు రూ.3 వేలు నిరుద్యోగ భృతిని అందిస్తారని బిసిలకు రక్షణ చట్టాన్ని తీసుకొచ్చి వారికి అన్ని విధాల అండగా నిలుస్తూ పేదలను సంపన్నులను చేస్తూ ఐదేళ్ళలో పేదల ఆధాయాన్ని రెట్టింపు, ఇంటింటికి మంచినీటి పథకం ద్వార ప్రతిఇంటికి ఉచితంగా ట్యాప్ కనెక్షన్ అందజేయాలని నిర్ణయిస్తూ చంద్రబాబునాయుడు అన్ని వర్గాల భవిష్యత్తుకు గ్యారెంటీని ఇస్తున్నారన్నారు. యువనేత ధర్మతే జ్‌గౌడ్ మాట్లాడుతూ చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావటం ద్వారనే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి సాధ్యం అవుతుందన్నారు. అంతకు ముందు ఆయాగ్రా మాల టిడిపి శ్రేణులు మాజీ ఎమ్మెల్యే జితేంద్రగౌడ్, యువనేత ధర్మతేజ్ గౌడ్‌కు ఘనస్వాగతం పలుకుతూ సన్మానించారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు రాజేష్‌నాయక్, పల్లె శ్రీనివాసులు, సుంకప్ప, లక్ష్మన్న, రామాంజనేయులు, సూరి, నూరప్ప, హరి, ఓబుళేసు, ఉసేనప్ప, సంజీవ, సోమునాథ్‌రెడి తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు చంద్రబాబునాయుడు ప్రకటించిన పథకాలను వివరిస్తున్న మాజీ ఎమ్మెల్యే జితేంద్రగౌడ్

యువనేత ధర్మతేజ్‌గౌడ్‌ను సన్మానిస్తున్న టిడిపి శ్రేణులు.

జిల్లాకు చేరుకున్న పదో తరగతి పరీక్షల జవాబు పత్రాలు

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 27 ప్రభాతవార్త

వచ్చే ఏడాది మార్చి 18 నుంచి జరిగే పదో తరగతి పబ్లిక్‌పరీక్షలకు సంబంధించిన జవాబు పత్రాలు బుధవారం అనంతపురంకు చేరుకున్నాయి. ఈ జవాబు పత్రాలను జిల్లా కేంద్రంలోని కెఎస్ఆర్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠ శాలలో భద్రపరిచారు. జిల్లా వ్యాప్తంగా 40, 300 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారని, ఈ పరీక్షలకు సంబంధించి దాదాపు 5 లక్షల 50వేల జవా బు పత్రాలు జిల్లాకు వచ్చాయని డిఈఓ వి.నాగరాజు, ఏసి గోవింద నాయక్ తెలిపారు.

జవాబు పత్రాలను లోపల పెట్టిస్తున్న ఏసి గోవిందనాయక్

పి.నారాయణపురంగ్రామంలో ఎండిపోయిన పప్పు సెనగ పంటను పరిశీలించిన ఎంపిఓ విజయ్‌కుమార్

కూడేరు, డిసెంబర్ 27 ప్రభాతవార్త

మండల రైతు భరోసా కేంద్ర పరిధిలోని పి.నారాయణపు రంగ్రామంలో రబి సీజన్‌లో వేసిన పప్పుశెనగ పంటను రైతులతో కలిసి ఎంపిడిఓ విజయ్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా సస్యరక్షణ చర్యలలో భాగంగా పచ్చపురుగు నివారణకు ప్రోప్నోపాస్ మందును 1.0 ఎంఎల్/1 ఎంఎల్ 1500 పిపిఎం నూనెను ఒక లీటరు నీటి కలిపి పిచికారి చేయవలసిందిగా తెలియజేశారు. పురుగు ఉద్రితి ఎక్కువగా ఉన్నట్లైతే పప్పుశెనగ పొలాలకు ఈ మెమెక్టిన్ బెంజేట్ పురుగు మందుకు ఎకరాకు 100-150 గ్రాముల 200 లీటర్స్ నీటికి కలిపి పిచికారి చేయవలసిందిగా తెలిపారు. ఎండి పోతున్న మొక్కలను పూర్తిగా తొలగించి, కేవలం ట్రైకోడెర్మ విరిడియా జీవశిలీంధ్రాన్ని ఎకరాకు 500 ఎంజిలు పొడి ఇసుకతో కలిపి పొలం మొత్తం చల్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఏఓవిహెచ్ఎ ప్రమోద్, గ్రామరైతులు పాల్గొన్నారు.

ఎండిపోయిన పప్పు సెనగ పంటలను పరిశీలిస్తున్న ఎంపిఓ విజయ్‌కుమార్

ఆంధ్రప్రదేశ్ కాపు జేఏసి రాష్ట్ర కన్వీనర్‌గా బత్తిని ఫణి మాధవ్

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 27 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ కాపు జేఏసి రాష్ట్ర కన్వీనర్‌గా అనంతపురం జిల్లాకు చెందిన బత్తిని ఫణి మాధవ్‌ను నియమిస్తూ ఆంధ్రప్రదేశ్ కాపు జేఏసి చైర్మన్ అమ్మ శ్రీనివాస్ నాయుడు బుధవారం నియామక ఉత్తర్వులు అందజేశారు. ఈ సంద ర్భంగా ఫణి మాధవ్ మాట్లాడు తూ.. ఆంధ్రప్రదేశ్ కాపు జేఏసి చైర్మన్ చేతుల మీదుగా నియామక పత్రం అందుకో వడం సంతోష:గా ఉందన్నారు. కాపుల ఐక్యత కొరకు, కాపులకు రాజ్యాధికార ఆశయ సాధన కోసం చైర్మన్ అడుగు జాడల్లో నడుస్తాను అన్నారు. అనంతపురం జిల్లా కాపుల అందరిని ఒక తాటి మీదకు తేవడానికి కృషి చేస్తానన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో దామా షా పద్ధతిలో కాపు సామాజిక వర్గంకు ఎమ్మెల్యే, ఎంపి సీట్లు కేటాయి ంచాలన్నారు. రాజకీయ పార్టీల మీద ఒత్తిడి తేవడానికి కృషి చేస్తానని తెలి పారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో కాపు సామాజిక వర్గం చాలా క్రియా శీలకంగా మారనున్నాయని, ఈ అవకాశాన్ని కాపు సోదరు లందరూ వినియో గించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ పదవి చేపట్టినందుకు ఆయనకు పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు.

నియామక ఉత్తర్వులు అందుకుంటున్న బత్తిని ఫణి యాదవ్

సమయపాలన పాటించని రాచానపల్లి సచివాలయ సిబ్బంది

సచివాలయంలో ఖాళీ కుర్చీలు దర్శనం అటెండెన్స్ రిజిష్టర్‌లో సంతకాలు ఫుల్, సచివాలయంలో సిబ్బంది మాత్రం నిల్

-అనంతపురం రూరల్, డిసెంబర్27ప్రభాతవార్త:

అనంతపురం రూరల్ మండలం రాచానపల్లి పంచాయితీలోని సచివాల యంలో సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించడం లేదు. ఇందుకు బుధవారం మధ్యాహ్నం 3 గంటల 45 నిమిషాల సమయంలో సచివాలయంలో ఖాళీగా కని పించిన కుర్చీల దృశ్యాలే నిదర్శనం.ఉదయం మాత్రం అందరు కార్యాలయం వచ్చినట్లు అటెండెన్స్ రిజిష్టర్ సంతకాలు మాత్రం ఫుల్,మధ్యాహ్న సమయంలో మాత్రం సిబ్బంది కార్యాలయం నిల్ దీనితో సచివాలయానికి పని నిమిత్తం వచ్చిన వారికి ఖాళీ కుర్చీలే సమాధానం చెప్పాల్సి వచ్చింది. కేవలం ఒక రాచానపల్లి సచివాలయంలో మాత్రమే కాదు రూరల్ మండలంలోని 35 గ్రామ సచివాలయల్లో ఇదే విధంగా సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించడం లేదని విశ్వనీయ సమాచారం.ఇప్పటికైన పై అధికారులు సచివాలయ సిబ్బంది గ్రామ సచివాలయల్లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు, మళ్లి మధ్యాహ్నం 3 గంటల నుంచి 5 గంటల వరకు విధులు న